Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 142, పేజీలు - 08

సోమవారం, ఆగష్టు 14, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY CELL 9885624336
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## కమ్యూనిస్టుల
# దారెటు..?



- వామపక్షలతో పొత్తుకు కేసీఆర్ అనుకూలమా
- కేసీఆర్ తో సయోధ్యకుదరని పక్షంతో కాంగ్రెస్ తో దోస్తి
- లెఫ్ట్ పార్టీల పొత్తంటేనే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెంబేలెత్తుతున్నారా ?
- జాతీయస్థాయిలో కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్ లెఫ్ట్ పార్టీలు రాష్ట్రంలో కలిసి పనిచేయడం కష్టమేమి కాదు
- లెఫ్ట్ పార్టీల పొత్తుతో ఇప్పటికే ఖరారైన కాంగ్రెస్ అభ్యర్థుల భావితవ్యమేంటి
- లెఫ్ట్ పార్టీల పొత్తుఅనివార్యమైతే ఖరారైన అభ్యర్థుల సర్దుబాటుపై మల్లగుల్లాలు పడుతున్న హస్తం పార్టీ నాయకులు.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా అధికారం కోసం పోటాపోటీ ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపిల రాజకీయ వ్యూహాలు ఆసక్తి రేపుతున్న వేళ ఎవరి రాజకీయ వ్యూహాలు ఫలిస్తాయనే దానిపై అందరిలోను ఉత్కంఠ కొనసాగుతోంది. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీతో కమ్యూనిస్టులు పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని చాలా కాలంగా ప్రచారం సాగుతున్న వేళ వామపక్షాల కూడా ఇదే ఆలోచనలో ఉన్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటి వరకు కేసీఆర్ నుండి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో గులాబీ బాస్ పొత్తుకు అనుకూలంగా ఉన్నారా లేదా అనే అంశంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ కేసీఆర్ కాదంటే కాంగ్రెస్ తో కలిసి ఎన్నికలకు వెళ్లే అవకాశాలను లెఫ్ట్ పార్టీలు పరిశీలిస్తున్నాయి. జాతీయస్థాయిలో వామపక్షాలు కాంగ్రెస్ కూటమితో కలిసి పని చేస్తుండటంతో రాష్ట్రంలో పొత్తు కుదరడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే లెఫ్ట్ పార్టీలతో పొత్తులు కుదుర్చుకోవడం రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు అంతగా ఇష్టం లేదనే వాదన వినిపిస్తోంది. ఇందుకు ప్రధాన కారణంగా పొత్తు కారణంగా తాము పలు సీట్లను ఆ పార్టీలకు వదులుకోవాల్సి వస్తుందనే భావన. అయితే రెండు లెఫ్ట్ పార్టీలతో పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితులు ఉత్పన్నమైతే ఏయే స్థానాలు అడుగుతారో, అక్కడ ఇప్పటికే కాంగ్రెస్ నుంచి పోటీకి సిద్దంగా ఉన్న అభ్యర్థుల సంగతేంటనేది

6లో ▶

## 50% కమిషన్ వ్యాఖ్యలు
### - కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీపై కేసు

- మధ్యప్రదేశ్ అసెంబ్లీకి డిసెంబరులో ఎన్నికలు
- సోషల్ మీడియాలో పోస్టులతో తీవ్ర దుమారం
- కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల ఆరోపణల కలకలం



భోపాల్ (ప్రశ్న న్యూస్) మధ్యప్రదేశ్‌లోని శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై చేసిన అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా, మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్, మాజీ కేంద్ర మంత్రి అరుణ్ యాదవ్‌లపై కేసు నమోదైంది. సోషల్ మీడియాలో అవినీతి అరోపణలపై నకిలీ లేఖను జ్ఞానేంద్ర అవస్తీ పేరిట ప్రచారం చేస్తున్నారంటూ పోలీసులకు బీజేపీ లీగల్ సెల్ కన్వినర్ నిమేశ్ పతాక్ ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్ల నుంచి 50 శాతం కమిషన్‌ను ప్రభుత్వం రాబడుతుందని ట్విట్టర్‌లో ప్రియాంక ఆరోపించారు. కమీషన్ ఇవ్వనిదే బిల్లులు ముందుకు కదలడం లేదంటూ హైకోర్టు సీజేకి కాంట్రాక్టర్లు లేఖ రాశారంటూ ధ్వజమెత్తారు.కర్ణాటకలో మాదిరిగానే మధ్యప్రదేశ్‌లోనూ కమిషన్ లేనిదే పనిజగట్లేదంటూ ఆరోపించారు. 'కర్ణాటకలోని అవినీతి బీజేపీ ప్రభుత్వం 40% కమీషన్ వసూలు చేసేది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ తన అవినీతి రికార్డును తానే బద్దలు కొట్టుకుంటూ ముందుకు సాగింది కర్ణాటక

6లో ▶

## గాజువాక నా నియోజకవర్గం
### - వచ్చే ఎన్నికల్లో జనసేన జెండా ఎగురుతుంది

- గాజువాకలో పవన్ కల్యాణ్ భారీ బహిరంగ సభ
- జగన్ దోపిడీదారుడు అని తెలిసి కూడా గత ఎన్నికల్లో నమ్మారని వెల్లడి
- ఇదే గాజువాకలో తనకు అఖండ స్వాగతం లభించిందన్న పవన్
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందన
- 2024లో గాజువాకలో గెలిచేది జనసేన పార్టీయేనని ధీమా



**గాజువాక :** గాజువాకలో ఓటమిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి స్పందించారు. గాజువాక తన నియోజకవర్గమని, మన నియోజకవర్గమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గాజువాకలో జనసేన జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనను ఓడించి

6లో ▶

### బీఆర్ఎస్, బీజేపీలది
## ఫెవికాల్ బంధం
### - అది చంద్రశేఖర్‌కు అర్థమైంది , అందుకే రాజీనామా



**హైదరాబాద్ :** బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్నారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఆదివారం మాజీ మంత్రి చంద్రశేఖర్ ఇంటికి రేవంత్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ పునరేకీకరణలో భాగంగా కేసీఆర్ వ్యతిరేక శక్తులు ఏకంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధమని, వారిద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటారని

6లో ▶

## అమరావతిలో బాత్రూంలపైనా డ్రోన్లు ఎగరేశారు

- తాడికొండ నియోజకవర్గంలో లోకేశ్ యువగళం
- రావెలలో అమరావతి రైతులతో ముఖాముఖి
- వ్యాఖ్యాతగా వ్యవహరించిన స్థానిక ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి
- అమరావతి రైతుల పోరాటం ఐదు కోట్ల మంది ఆంధ్రుల కోసమన్న లోకేశ్
- ప్రజల పక్షాన మాట్లాడిన ఉండవల్లి శ్రీదేవిని కూడా వేధించారని వెల్లడి



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** టీడీపీ యువనేత నారా లోకేశ్ తాడికొండ నియోజకవర్గం రావెలలో అమరావతి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, వైసీపీ బహిష్కృత నేత ఉండవల్లి శ్రీదేవి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, ఏపీ రాజధాని కోసం అమరావతి రైతులు ఏటా మూడు పంటలు పండే భూమిని త్యాగం చేశారని కొనియాడారు. ఈ త్యాగం ఐదు కోట్ల మంది ఆంధ్రుల కోసమేనని తెలిపారు. తాము మొదటి నుంచి అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని, అభివృద్ధి వికేంద్రీకరణ చేతల్లో చూపించిన వ్యక్తి చంద్రబాబు అని లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతిని రాజధానిగా చేసి

6లో ▶

## గద్దర్ కుటుంబానికి పరామర్శ

- ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం
- గద్దర్ చరిత్రను పాఠ్యాంశాల్లో ముద్రించాలని డిమాండ్
- గద్దర్ ఫ్యామిలీకి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలన్న షర్మిల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ కు గత 9 ఏళ్లుగా సీఎం కేసీఆర్ అపాయింట్ మెంట్ ఇవ్వలేదు అని, తాను నియంత అని బీఆర్ఎస్ అధినేత నిరూపించుకున్నారు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గతంలో గద్దర్ ను జైల్లో సైతం పెట్టించిన ఘనుడు కేసీఆర్ అంటూ మండిపడ్డారు. గద్దర్ కుటుంబసభ్యులను షర్మిల ఆదివారం పరామర్శించారు. గద్దర్ భార్య కన్నీళ్లు పెట్టుకుంటే ఆమెను ఓదార్చారు. గద్దర్ ఆశయాల కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గద్దర్ అన్న జీవితాంతం

6లో ▶

## గ్రూప్-2 ఎగ్జామ్స్ రీషెడ్యూల్




- సరిగ్గా ఎన్నికల సమయంలోనే పరీక్షలు
- నవంబర్ 2, 3 తారీఖుల్లో పరీక్ష
- ఉత్తర్వులు జారీ చేసిన టీఎస్పీఎస్సీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీఎస్పీఎస్సీ గ్రూప్-2 పరీక్షల వాయిదాపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించాలని ముందుగా సర్కారు నిర్ణయించగా అభ్యర్థుల ఆందోళనలతో దిగివచ్చిన ప్రభుత్వం రీషెడ్యూల్ చేయాలని టీఎస్పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో సాధ్యాసాధ్యాలను పరిశీలించి గ్రూప్-2 పరీక్షను మళ్లీ నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించింది టీఎస్పీఎస్సీ. ఈ మేరకు రీ షెడ్యూల్ చేస్తున్నట్టుగా అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో సరిగ్గా ఎన్నికల సమయంలోనే ఈ పరీక్షలు జరగనున్నాయి. ఓవైపు పరీక్షలు, మరోవైపు ఎన్నికల హడావిడి నెలకొననుంది. అటు ఉద్యోగాల కోసం ప్రయత్నించే అభ్యర్థులకు ఇటు రాజకీయ అభ్యర్థులకు అదే కీలక పరీక్షా సమయంగా మారనుంది. షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో డిసెంబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉంది. కాగా షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్తామని సీఎం కేసీఆర్ కూడా పలుమార్లు చెప్తూ వస్తున్నారు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్‌లోనే విడుదల కానుంది.

6లో ▶

## తిరుమలలో చిరుత కలకలం

- తిరుమలలో మళ్లీ కనిపించిన చిరుత
- మరోసారి నడకమార్గంలోనే చిరుత కలకలం
- అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు



**తిరుపతి / తిరుమల :** తిరుమలలో మరోసారి చిరుత కలకలం రేపింది. నడకదారిలో మళ్లీ చిరుత కనిపించింది. 2450 మెట్టు వద్ద చిరుత కనిపించడంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. భక్తులు భయపడకుండా

6లో ▶

## క్షణం నిలబడితే నరకం

- ప్రపంచాన్ని అతలాకుతులం చేసిన కరోనా వైరస్
- దీర్ఘకాలిక బాధితులుగా మారిన పలువురు రోగులు
- 10 నిమిషాలు నిలబడితే నీలంగా మారుతున్న కాళ్లు
- లాన్సెట్ అధ్యయనంలో వెలుగులోకి కీలక విషయాలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఏ ముహూర్తాన కరోనా మహమ్మారి మొదలైందో గానీ యావత్ ప్రపంచాన్ని సంక్షోభంలో నెట్టేసింది. ప్రజల ఆరోగ్యంతో పాటు వారి జీవనోపాధి సహా అన్ని రంగాలను దెబ్బకొట్టింది. మూడేళ్లు గడిచినా ఇంకా కరోనా ప్రభావం నుంచి తెరుకోలేకపోతున్నాం. ఇక, కొందరు దీర్ఘకాలిక కోవిడ్ బాధితులుగా మారిపోయారు. ఇలాంటి బాధితులు అనేక అరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొన్ని అసాధారణ కేసుల్లో కోవిడ్ బాధితులు ఒక్క నిమిషం పాటు కూడా

6లో ▶

## నిర్లక్ష్యమా.? చికిత్స లోపమా.?

- మహారాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మరణాల కలకలం
- రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం
- షిండే సర్కారుపై విమర్శలు గుప్పిస్తోన్న విపక్షాలు



**ముంబై (ప్రశ్న న్యూస్)** ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటల్లోనే భారీగా రోగులు మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. మహారాష్ట్రలోని థానే ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రభుత్వాస్పత్రిలో అనారోగ్యం కారణంగా 18 మంది మృతిచెందారు. దీంతో తీవ్ర దుమారం రేగుతోంది. ఈ ఘటనపై స్పందించిన మహారాష్ట్ర ప్రభుత్వం.. రెండు రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు ఆరోగ్య శాఖ మంత్రి తానాజీ సావంత్ ఆదేశాలు జారీచేశారు. వయో భారం, ఆరోగ్యం విషమించిన తర్వాత ఆస్పత్రికి రావడంతో మరణాలు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు.భారీగా మరణాలు చోటుచేసుకోవడంతో ఆస్పత్రి వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించినట్టు డీసీపీ గనేశ్ గావ్డే వెల్లడించారు. ఆస్పత్రి వైద్య విద్యా పరిధిలో ఉన్నందున ఆ శాఖ మంత్రి ముష్రిఫ్ సమీక్షిస్తున్నట్లు మంత్రి సావంత్ పేర్కొన్నారు. మృతుల్లో పది మంది మహిళలు.. 8 మంది పురుషులు ఉన్నారు. వీరిలో ఆరుగురు థానేకు చెందినవారు.. నలుగురు కళ్యాణ్, ముగ్గురు షాపూర్,

6లో ▶

## బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయ కార్యనిర్వహణ అధికారిని కలిసిన బాపునగర్ వాసులు



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, బల్కంపేట, ఆలయ కార్యనిర్వహణ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కుంట నాగరాజును దేవాలయం ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేసిన తెలియజేస్తున్న బాపు నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరి సింగ్ జాదవ్,సీనియర్ సిట్జన్ జగన్ సింగ్, వి టి నాయక్,ధన్ సింగ్,రూప్ సింగ్, రాంచందర్,హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## "హర్ ఘర్ తిరంగా" ప్రతి ఇంటిపై జాతీయ జెండ ఆవిష్కరణ



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** "హర్ ఘర్ తిరంగా" అనేది భారతదేశంలోని ప్రతి ఇంటిలో దేశభక్తి ఐక్యతకు చిహ్నంగా జాతీయ జెండా, భారతీయ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించమని ప్రోత్సహించే నినాదం.ఆజాది క అమృత్ మహోత్సవం లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపుమేర "హర్ ఘర్ తీరంగా" లో కార్యక్రమంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల మహేష్ బి.కె.గూడా తన నివాసం పైన జాతీయ జండా ఆవిష్కరించారు..

## సనత్‌నగర్ నియోజకవర్గంలో డాక్టర్ రవీందర్ గౌడ్ పాదయాత్ర



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బన్సిలాల్‌పేట్ సిసినగర్, న్యూ భోయిగూడ లో ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. బస్తీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ 'కాలనీ నేస్తం-కాంగ్రెస్ హస్తం' అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయాస్త్రాలు, యూత్ డిక్లరేషన్ హామీలను కరపత్రాల ద్వారా గడపగడపకు తీసుకోని వెళ్దాము అని తరువాత వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని తేలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ కమల్ రాజ్, కెకె, మణి మాల, శ్రీనివాస్, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల జరగనున్న రాజకీయ యుద్ధభేరి బయలుదేరిన పద్మశాలీలు



**ధర్పల్లి( ప్రశ్న న్యూస్)** రాజకీయ పార్టీల అతీతంగా కోరుట్ల జరుగుతున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి ఆదివారం పద్మశాలి అందరూ ఏకమై ఇంటికొకరు చొప్పున గ్రామ స్థాయి నుండి మండలం అలాగే జిల్లాల స్థాయి నుండి పద్మశాలి యుద్ద బేరి సభాకు పద్మ శాలిలు భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు చిలుక రాజేశ్వర్, సంఘం అధ్యక్షులు మరిపెద్ది రాజు, సర్పంచుల పోరం అధ్యక్షుడు కొండ చంద్రశేఖర్, మదసూ మధు, శ్రీధర్, కొండ శ్రీనివాస్, గంగా మోహన్, లింబద్రి, పాము నారాయణ, బిల్ల నవీన్ నరేష్, సబ్బని గంగాధర్,గుండుక సత్యనారాయణ,దాసరి గంగాధర్, రాము, మహెందర్, రాజశేఖర్,బాల వినోద్, తదతరులు పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం: ఆర్య సత్తయ్య



శంషాబాద్(ప్రశ్న న్యూస్) శంషాబాద్ నడికుడ అమ్మపల్లి బుర్కుంట సతీష్ ఫామ్ హౌస్ లో జెడ్పిఎస్హెచ్ స్కూలు పిల్లలకు ధ్యానము ప్రాణయమాలు ఆసనాలు ఆహార నియమాలు సంపూర్ణ ఆరోగ్యం సంస్కారం నూతన చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి ఆర్య సత్తయ్య సీనియర్ యోగవి స్తారకుడు తెలిపారు.

# భట్రాజు అభివృద్ధిలో నేనుంటా

**- అన్ని విధాలా మీకు అండగా ఉంటా**

**- బడుగు బలహీన వర్గాలు అందరం ఏకం కావాలి: కాలేరు వెంకటేష్**



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట నియోజకవర్గం భట్రాజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భట్రాజు సంఘం నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఆనందంగా ఉందని భట్రాజు ఐక్యత అంటే ఏమిటో అర్ధమవుతుందని రాబోయే రోజుల్లో భట్రాజు కుల ఫెడరేషన్ కై పాటుపడతానని నియోజకవర్గంలో కుల సంఘ భవనానికి నా వంతు కృషి చేస్తానని రానున్న రోజుల్లో రాజకీయంగా మీకు అండగా ఉంటానని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని భట్రాజు కుల బంధువులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ కాలేరు మీకు సాటి ఎవరూ లేరని అంబర్ పేట నియోజకవర్గని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తూ పేద మధ్యతరగతి ప్రజలు చనిపోతే దహన సంస్కారాలకు అయ్యే ఖర్చును మీరు భరిస్తూ బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూ అందరివాడిగా పేరు తెచ్చుకున్న కాలేరు మీకు సరి లేరు ఎవరు అని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం భట్రాజు కుల సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజార్టీ తో గెలిపించుకుంటా మని మీ అభిమానం మరువలేమని ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, భట్రాజు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురపాటి నరసింహారాజు, ప్రధాన కార్యదర్శి ప్రతి కంఠం భరద్వాజ రాజు, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రతి కంఠం హేమలత, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అంబటి బాపిరాజు, ప్రధాన కార్యదర్శి జొన్న గడ్డల మూర్తి రాజు, ఉపాధ్యక్షులు బొల్లెపల్లి నరసరాజు, మాజీ యూత్ అధ్యక్షులు బొల్లెపల్లి సీతారామరాజు, ప్రకాష్ రాజు, భాను రాజు, కరుణాకర్ రాజు,వెంకటేశ్వర రాజు, నరేందర్ రాజు,మహేష్ రాజు, ఆనంద్ రాజు, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట నియోజకవర్గం యువజన నాయకులు దిలీప్ రాజు, విజయ్ రాజు, వెంకటరమణ రాజు,లక్ష్మణ్ రాజు, రాఘవేంద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రంలో గో సంరక్షణ పథకానికి కు రూ, లక్ష విరాళం

**- దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



**శ్రీశైలం(ప్రశ్న న్యూస్ )** శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి, వరంగల్ వాస్తవ్యులు యుగంధర్ 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు ఏ. నాగరాజుకు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ ఎన్క్లేవ్ కమ్యూనిటి హాల్లో నల్లగండ్ల సిటిజెన్ హాస్పటల్,సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో ఎత్తు, బరువు,రక్తపోటు,షుగర్,పల్స్, కంటి,దంతపరీక్షలతో పాటు ఈసీజీ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ తహా జనరల్ ఫి జిషియన్,డాక్టర్ అక్షయ డెంటల్,శివ ఆప్తమాలజిస్ట్, రోగులకు వివిధ చికిత్సలను అందించి తమ వైద్య సేవలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు నిత్యవ్యాయామం, మెడిటేషన్,యోగ, ధ్యానము,కనీసం 40 నిమిషాలు నడక చేయాలన్నారు.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు, పాలఉత్పత్తులు,చేపలు, గ్రుడ్లు,తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని,ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు,సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మనం తీసుకొనే ఆహారం విషయంలో సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆంజనేయ రాజు, కరుణాకర్ గౌడ్, చంద్రశేఖర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణు ప్రసాద్, జనార్ధన్, శివ రామిరెడ్డి, అమ్మయ్య చౌదరి, రామిరెడ్డి (సీనియర్ సిటిజెన్ ఫోరమ్ అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రతినిధులు జాకీర్ హుస్సేన్, హరీష్ పాల్గొన్నారు.ఈ శిబిరంలో102 మందికి వైద్యసేవలు అందించారు.

## శిల్పారామంలో ఘనంగా సంగీత సాహిత్య సమ్మేళనం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోని శిల్పారామంలో వెంపటి లక్ష్మీ శ్రీనివాస శాస్త్రి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంపటి లక్ష్మీనారాయణ శర్మ అద్వర్యం లో "శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం " తొమ్మిదొవ వార్షికోత్సవ సంబరాలను అట్టహాసంగా ప్రారంభించారు. అందులో భాగంగా వేదవతి ప్రభాకర్ శిష్య బృందం చే సంగీత లయ విన్యాసం రమ్య,తేజస్వి పాటలను ఆలపించారు. అనంతరం కీర్తి శేషులు పద్మవిభూషణ్ డాక్టర్ వెంపటి చిన్న సత్యం కుమార్తె చావలి బాలాత్రిపురసుందరి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం చూపరులను అలరించింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ కోమల్ కపూర్ అత్యుతమ శాస్త్రవేత్త,చైర్మన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ , డిపార్ట్మెంట్ అఫ్ అటామిక్ ఎనర్జీ,మాధవపెద్ది సురేష్, కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశి రామరాజు,వేదవతి ప్రభాకర్,ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించి సన్మానించారు. వసంత స్వరజతి, బృందావన నిలయే, దేశభక్తి గీతం, మరకతమణిమయ, పరమపురుషుడు తదితర అంశాలను సౌమ్య, శ్రీయ, శశికళ, వైష్ణవి, అనన్య, అనురిత, ఇషితా, వెంకట్ దీక్షితులు ప్రదర్శించి మెప్పించారు.

## మన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి గౌరవించుకుందాం

**- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి**

**-చందానగర్ డివిజన్ లో జాతీయ జెండాలను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటి నుంచి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి త్రివర్ణ పతాకాన్ని గౌరవిద్దామని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు. అందులో భాగంగా జవహర్ నగర్ లో జాతీయ జెండాలను పలువురికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు వారి వారి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగాలను చేసి మనకు స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టారన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి హర ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఎమ్మెల్యేలను రాష్ట్ర మహిళ కమిషన్ చైర్పర్సన్ ను సన్మానించిన కొల్చారం మండలం డీలర్ సంఘం అసోసియేషన్ సభ్యులు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండలం డీలర్ సంఘం అసోసియేషన్ సభ్యులు ఆదివారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి ని మెదక్ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి ని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాల్వాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డీలర్ సంఘం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం డీలర్ల యొక్క బాధను చూసి చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నడిపేవారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు నుండి తమ కష్టాలను గుర్తించి క్వింటాలుకు 75 రూపాయల నుండి 140 రూపాయలకు పెంచిన మిషన్ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డికి మెదక్ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత పెంచినందుకు వారికి డీలర్ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ గుప్తా ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె ధనరాజ్ , కొల్చారం మండల డీలర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధిరాములు , ఎగొండ, కొల్చారం మండలం సీనియర్ డీలర్ దుర్గయ్య, బాల్ రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటరమణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి. ఆర్. అంబెడ్కర్ ఆదర్శప్రాయులు

**- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని మెదక్ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మెదక్ లోని సంజీవయ్య కాలనీలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ మహానుభావుడు అంటరానితనం, కుల నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. రాజ్యాంగ శిల్పిగా అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించడం వల్ల అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు . ఆ మహానుభావుని అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంటరానితనం, కుల నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. రాజ్యాంగ శిల్పిగా అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించడం వల్ల అన్నిరంగాల్లోరాణించగలుగుతున్నారని తెలిపారు .ఆ మహానుభావుని అందరు ఆదర్శంగాతీసుకోవాలన్నారు.భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాలు ఉన్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని అందుకోసమే దళిత బహుజనుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందనిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ అధ్యక్షుడు గంగాధర్ కౌన్సిలర్లు వసంత్ రాజ్, రాజలింగం,కో ఆప్షన్ మెంబర్ ఉమర్,మాజీ కౌన్సిలర్ యశోద రాజు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ దళిత నాయకులు సంజీవ్ ఎర్ర శంకర్ భాస్కర్ బత్తుల ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం సంజీవయ్య కాలనీ అధ్యక్షుడు లింగం ఉపాధ్యక్షులు యాదగిరి కార్యదర్శి ఇస్మాయిల్ జాయింట్ సెక్రెటరీ శంకర్ కోశాధికారి వై రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) ఈనెల 19న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ లో నిర్మించిన నూతన కలెక్టరేట్ భవనంతో పాటు జిల్లా ఎస్పీ కార్యాలయం, బి ఆర్ యస్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇఫ్కో డైరెక్టర్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, డిఎస్పి ప్రాణిధర్ వివిధ శాఖ అధికారులు ఆయా భవనాలను పరిశీలించారు.కలెక్టరేట్ భవనంలో ని విద్యుత్, గార్డెన్ తోపాటు భవనంలో మిగిలిపోయిన పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కమిషనర్ జానకిరామ్ సాగర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు యం గంగాధర్, నాయకులు జుబేర్ అహ్మద్,నవీన్ తదితరులు ఉన్నారు.

## సంపాదకీయం

# అరచేతిలో స్వతంత్రం

ఒక్కోసారి చేతిలో ఖాళీ ఉంటుంది. కానీ ఆ ఖాళీకి సార్థకత తెచ్చేలా చేయగలిగిందేమీ తోచదు. అప్పుడు ఆడుకోవడానికి ఆన్‌లైన్ అనేది మంచి గేమ్. అందరినీ వ్యసనపరులను చేసే ఆన్‌లైన్ గేమ్స్ గురించి కాదుబీ ఆన్‌లైన్‌తోనే ఆడుకోవడం! దీనికి గూగుల్, వికీపీడియా, యూట్యూబ్, ట్విట్టర్ లాంటివన్నీ పనిముట్లు. ఒకదాన్లోంచి ఇంకోదాన్లోకి గెంతుతూ, కొత్త విషయాలకు ద్వారాలు తెరుచుకుంటూ వెళ్లడం సరదాగా ఉంటుంది. మామూలుగా అయితే ఇలాంటి విషయాలను తెలుసుకోవడానికి గ్రంథాలయాలను చుట్టేయాలి. అంత శ్రమ లేకుండా మన అరచేతిలోనే ఆ భాండాగారం ఉంది.

ఎక్కడినుంచి మొదలు పెట్టాలనే సమస్య అయితే ఉంటుంది. ఇది వ్యక్తిగత ఎంపిక. ఉదాహరణకు ప్రపంచ సినిమాను ఇష్టపడే ఏ స్నేహితుడో ఈ పేరును డ్రాప్ చేసివుంటాడని అనుకుందాం: 'హిరోషిమా మాన్ అమౌర్'. ఈ ఒక్క హింటు మీదే ఎన్నో విషయాలు పోగేయవచ్చు. హిరోషిమా అంటే అర్థమౌతోందిబీ తర్వాతి పదాలు? గూగుల్ ఎందుకుంది? మాన్ అంటే ఫ్రెంచ్‌లో 'నా'. అమౌర్ అంటే ప్రేమ.

రెండో ప్రపంచ యుద్ధపు బీభత్సాన్ని చిత్రించిన సినిమా ఇది. కానీ ఆ బీభత్సం కథాకాలానికి సుదూర గతం. యుద్ధం మనుషుల మనసుల్లో ఎంత లోతైన గాయాలను చేసిందో జ్ఞాపకాల తలపోత ద్వారా చెప్పిన సినిమా. దీర్ఘ కవిత లాంటి సినిమా. పేరులేని అతడు, ఆమె జరిపే ఏకాంత సంభాషణ. ఇదంతా సినిమా చూస్తే అర్థమౌతుంది. సినిమాకు బయటి సంగతులు?

ప్రపంచ సినిమా గతిని మార్చిన 'న్యూ ఫ్రెంచ్ వేవ్'కు ఈ సినిమా ఒక శక్తిమంతమైన చేర్పు. 1959లో వచ్చింది. ఈ వేవ్‌లో శిఖరంగా చెప్పే 'బ్రెత్‌లెస్' కంటే ఏడాది ముందే విడుదలైందని తెలియడం అదనపు విశేషం. ఇదొక ఫ్రెంచ్%--%జపనీస్ ఉమ్మడి నిర్మాణం. తగినట్టుగానే 'ఆమె' ఫ్రెంచ్ నటి, 'అతడు' జపనీస్ నటుడు. ఎమాన్యుయెల్ రివా, ఎయిజీ ఒకాడా. వీళ్ల విశేషాలేమిటి? రివా సరిగ్గా తొంభై ఏళ్లు బతికి 2017లో చనిపోయింది.

ఆమె కవయిత్రి, ఫొటోగ్రాఫర్. ఇంకా చాంటెయూజ్. అంటే బార్ లేదా స్టేజ్ మీద పాడే నైట్‌క్లబ్ సింగర్. వీటన్నింటికంటే ఆకట్టుకునే విశేషం, ఆమె మరో సుప్రసిద్ధ సినిమా%--% 'అమౌర్'. రెండిట్లోనూ ప్రేమ ఉంది చూశారా? అది విదేశీ భాషా చిత్రం విభాగంలో 2012లో ఆస్కార్ గెలుచుకున్న ఫ్రెంచ్ సినిమా.

ఈమెను ఇక్కడ వదిలేసి 'అతడి' దగ్గరికి వెళ్తే%--% ఓహో! ఈ ఎయిజీ ఒకాడా 1964లో వచ్చిన జపనీస్ కల్ట్ సినిమా 'వుమన్ ఇన్ ద డ్యూన్స్'లో హీరోనట! అందుకేనా ఆ రెండింట్లోనూ ఒకే రకమైన మగటిమి నవ్వు ఉంటుంది! ఇలాంటి నవ్వు బహుశా యూకియో మిషిమా ఇష్టపడతాడు. ఈయనెందుకు వచ్చాడు మధ్యలో? అదే 1960ల్లో ఆయన్ని సాహిత్యంలో నోబెల్ పురస్కారం వరిస్తుందనుకున్నారు.

కండలు తీరి మంచి దేహదారుఢ్యంతో ఉండే మిషిమా వేషధారణ, జీవనశైలి ఒక యోధుడిని తలపించేది. జపనీస్ సాహిత్యం 'సుకుమార హృదయ' సంబంధి అనీ, దాన్ని తాను 'మగటిమి' దిశగా లాక్కెళ్తున్నాననీ అనేవాడు.

ఇంతకీ మనం దర్శకుడి గురించి వాకబు చేయనేలేదు. ఆయన పేరును ఫ్రెంచ్ ఉచ్చారణలో అలె రెనీ అనాలట. ఈ రెనీకి సంబంధించిన విశేషాలేమిటి? 1922లో జన్మించాడు. అంటే పోయినేడాదే శతజయంతి ఉత్సవాలు ముగిశాయి. దీనికంటే ముఖ్యమైనది,
ప్రపంచ మేటి డాక్యుమెంటరీల్లో ఒకటిగా చెప్పే 'నైట్ అండ్ ఫాగ్'కు దర్శకత్వం వహించడం! 1956లో వచ్చిన ఈ డాక్యుమెంటరీ నాజీ కాన్సంట్రేషన్ క్యాంపుల్లో శవాల గుట్టలుగా మిగిలిన యూదుల దయనీయ గాథను కడుపులో తిప్పేంత దగ్గరగా చూపుతుంది.

# సౌరాష్ట్రే సోమనాథంచ..







పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో ఉంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి ద ం్యన వి ం న ా అభయమిస్తున్నారు. అ న ే డ ు దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్ష్ే త్ర ం వ ం ది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథ క్షేత్రంగా పేరొందింది.

**చంద్రునికి శాపవిముక్తి కలిగించిన శివుడు :** దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రునికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా ఉన్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదుచేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాపమిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

**ఆదిలో స్వర్ణాలయం :** చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన వ ర వ ూ న ం ద భ ర ి త ు డ ్క బంగారంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణాసురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వరుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదేశాల్లో మాత్రం మరింత ప్రభావవంతంగా ఉంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువై ఉన్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది.

**ఉక్కుమనిషి సంకల్పంతో పునర్‌నిర్మాణం :** సోమనాథక్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండయాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడైన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయంలోనే ఆలయంనుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. ఢిల్లీ పాలకుడైన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం. యుగయుగాలుగా భక్తుల కోసం కొలువైవున్న సోమనాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...** ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రంఆలయ సమీపంలోని ఇతర మందిరాలుక్రీ.శ. 1782లో మహాభక్తురాలైన అహల్యాబాయ్ హోల్కర్ మరో ఆలయాన్ని సమీపంలో నిర్మించింది. క్షేత్రంలో నిరాటంకంగా పూజలు చేసుందుకు ఆలయాన్ని నిర్మించారు. శ్రీకపర్థి వినాయక మందిరం, హనుమాన్ మందిరాలను వీక్షించవచ్చు. అరేబియా సముద్రం సమీపంలోనే వుండటంతో సూర్యాస్తమయాన్ని వీక్షించేందుకు వల్లభ్‌ఘాట్ అనే ప్రదేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ ఘాట్ నుంచి సూర్యాస్తమయం చూడటం భక్తులకు చిరస్మరణీయ అనుభూతిని కలిగిస్తుంది.**ఎలా చేరుకోవాలి :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌కు ఆలయం 412 కి.మీ. దూరంలో వుంది.డయ్యు విమానాశ్రయంనుంచి 90 కి.మీ.దూరం. అక్కడ నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా సోమనాథ్ చేరుకోవచ్చు. సమీప రైల్వేస్టేషన్ వెరవెల్ 5 కి.మీ.దూరంలో వుంది.

# బాత్రూమ్ ఇలా క్లీన్ చేస్తే మెరిసిపోతుంది



బాత్‌రూమ్ క్లీనింగ్ అనేది చాలా ముఖ్యం. దీనిని క్లీన్ చేసేటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి.. అప్పుడే పర్ఫెక్ట్ క్లీన్ అవుతుంది.. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి..కరోనా వైరస్ మహమ్మారి ప్రపంచానికి పరిచయమైన దగ్గర నుండీ ప్రజలకి జాగ్రత్త పెరిగిపోయింది. చేతులు కడుక్కోవడం, గ్రోసరీస్ ని శానిటైజ్ చేయడం వంటి పనులు అందరూ పాటిస్తున్నారు. డోర్ నాబ్స్, కిచెన్ రోజూ క్లీన్ చేస్తున్నారు వైరస్ ని లోపలికి రానివ్వకుండా ఉండడం కోసం. కానీ, మీ బాత్రూమ్ ని ఎన్నిసార్లు క్లీన్ చేయాలో ఎప్పుడైనా ఆలోచించారా? పైగా ఈ లాక్ డౌన్ సమయంలో బాత్రూమ్ ని బాగా వాడుతున్నాం కూడా. బాత్రూమ్ లో డిసింఫెక్టెంట్స్ ఎలా వాడితే బాత్రూమ్ శుభ్రంగా ఉంటుందో తెలుసుకోవడానికి చదివేయండి మరి.

**సరైన పద్ధతి :** అందరం ఈ మధ్యకాలంలో తరచూ చేతులు కడుక్కోవడంతో బాత్రూమ్‌కి ట్రిప్స్ ఎక్కువైపోయినాయి. ఇలాంటి సిట్యుయేషన్ లో అందరికీ తలొక టాయిలెట్ ఉంటే బావుంటుంది కానీ, అలా కుదరని పక్షంలో, ఈ క్రింది టిప్స్ పాటిస్తే మంచిది. టాయిలెట్ హైజీన్‌లో భాగంగా మీరు యూజ్ చేసిన తర్వాత టాయిలెట్ సీట్‌ని శుభ్రంగా తుడవాలి. టాయిలెట్ పేపర్ అందుబాటులో పెట్టుకుని కొద్దిగా డిసిన్‌ఫెక్టెంట్ యూజ్ చేసి సీట్‌ని క్లీన్ చేయండి. ఇందువల్ల తర్వాత బాత్రూమ్ కి వచ్చేవారికి కాస్త హాయిగా ఉంటుంది, బాత్రూం లో మంచి హైజీన్ మెయింటెయిన్ అవుతూ ఉంటుంది. కరోనా వల్ల అందరూ ఇంట్లోనే ఉండి తరచూ చేతులు కడుక్కోవడం వల్ల వాష్ బేసిన్ వాడకం కూడా బాగా పెరిగిపోయింది. పైగా, వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఎక్కువ మంది ఇంట్లోనే ఉంటున్నారు. ఇరవై సెకన్ల పాటూ సబ్బు, నీటితో మీరు మీ చేతుల్ని శానిటైజ్ చేసుకుంటున్నారు. బానే ఉంది, మరి వాష్ బేసిన్ దగ్గర ఉండే ట్యాప్ సంగతేమిటి? మీరు చేతులు కడిగిన ప్రతిసారీ ట్యాప్‌ని టచ్ చేస్తారు కదా. వాష్ బేసిన్ ఏరియా క్లీన్ గా ఉండడం కోసం ట్యాప్స్ ని కూడా రెగ్యులర్ గా డిస్ఇన్‌ఫెక్ట్ చేస్తూ ఉండండి. హ్యాండ్స్ వాష్ చేసుకున్న తరువాత మీ ముంజేయితోనో, మోచేతితోనో ట్యాప్ క్లోజ్ చేయడం మంచి పద్ధతి. రోజుకి రెండు మూడు సార్లైనా ట్యాప్స్ ని డిస్ఇన్‌ఫెక్ట్ చేయాలి. సోప్ వాటర్‌తో బాత్రూం డోర్ నాబ్స్, టాయిలెట్ సీట్, వాష్ బేసిన్, ట్యాప్స్‌ని రోజూ క్లీన్ చేయాలి. టాయిలెట్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండండి, అలాగే మీరు వాడిన తరువాత శానిటైజ్ చేసి వస్తే తరువాత బాత్రూమ్ కి వెళ్ళేవారికి బావుంటుంది. ఇంట్లో ఎవరికైనా ఒంట్లో బాగుండకపోయినా, సింప్టమ్స్ ఏవైనా కనిపిస్తున్నా వారిని ఐసొలేట్ చేసి వారికి సెపరేట్ బాత్రూమ్ కేటాయించడం అవసరం. మీరు ఖంగారు పడిపోయి దేన్నీ క్లీన్ చేయనక్కరలేదు, రెగ్యులర్ గా క్లీన్ చేస్తూ ఉంటే చాలు, సరిపోతుంది. అలాగే, ఇంట్లో అందరూ కూడా ఆప్టిమమ్ హైజీన్ మెయింటెయిన్ చేస్తూ శానిటైజ్ చేస్తూ ఉంటే మీ బాత్రూమ్ క్లీన్ గా నీట్ గా ఉంటుంది.వీటితో పాటూ ఇంకొన్ని టిప్స్ పాటిస్తే మీ బాత్రూమ్ ఎప్పుడూ తళతళలాడుతూ ఉంటుంది. అవేమిటో చూసేయండి మరి.1. స్నానం తరువాత విడిచిన బట్టల్ని కంపల్సరీగా బయటకి తెచ్చి ఉతికే బట్టలు ఉంచే ప్లేస్‌లో పెట్టేయాలి. 2. తడి టవల్ అక్కడే రాడ్ మీద ఉంచకుండా బయటకి తెచ్చి ఆరవేయాలి.3. ఫ్లష్ చేయబోయేముందు టాయిలెట్ లిడ్ క్లోజ్ చేసి ఫ్లష్ చేయాలి.4. మీరు వాడే ప్రోడక్ట్స్ బయటకి కనిపించకుండా ఉండేలా క్యాబినెట్ లో పెట్టుకుంటే వాటి మీద డస్ట్ పేరుకోకుండా ఉంటుంది.5. టూత్ బ్రషెస్ ఎప్పుడూ కూడా ఓపెన్ గా ఉంచకూడదు. 6. రాత్రి పడుకునే ముందు బ్రష్ చేసుకున్నాకి ఒకసారి వాష్ బేసిన్ క్లీన్ చేసి వచ్చేస్తే హాయిగా ఉంటుంది.7. బాత్రూమ్ వాడిన తరువాత ఐదు నిమిషాలు ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్ చేసి ఉంచితే, ఎలాంటి వాసనలూ ఉండవు.8. బాత్రూమ్ క్లీన్ చేసే ప్రోడక్ట్స్ బాత్రూం లోనే పెట్టుకోండి.9. కంటికి కనిపించేలా ఎన్ని వస్తువులుంటే క్లీన్ చేసేటప్పుడు అంత పని పెరుగుతుంది.

10. మీరు బాత్రూం లోపలికి వెళ్ళినప్పుడల్లా సోప్ ని బాక్స్ లో తిరగేసి పెట్టి రండి. ఇలా చేస్తూ ఉంటే సోప్ ముద్దగా అవ్వదు. లేదా, స్నానం తరువాత సోప్ బాక్స్ బయటకి తెచ్చి గాలికి ఆరనివ్వండి.11. మీరు వాడని పెర్ఫ్యూమ్ ని బాత్రూమ్ లో ఉంచి మీరు బయటకి వస్తున్నప్పుడల్లా కొద్దిగా లోపల స్ప్రే చేసి వచ్చేయండి. బాత్రూమ్ మంచి స్మెల్ వస్తూ ఉంటుంది. అయితే, స్ప్రే చేశాక వెంటనే లోపలికి వెళ్ళకండి.

# టిఎస్ఆర్టీసీ ట్రాకింగ్ యాప్ 'గమ్యం'

# ఆవిష్కరించిన ఎండి సజ్జనర్

(వెంపటి విజయ్ కుమార్- ప్రశ్న న్యూస్)



సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు టిఎస్ఆర్టీసీ మరో ముందుడుగు వేసింది. అత్యాధునిక ఫీచర్లతో బస్ ట్రాకింగ్ యాప్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది. ఈ బస్ ట్రాకింగ్ యాప్ నకు 'గమ్యం' గా నామకరణం చేసింది. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ ప్రాంగణంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో 'గమ్యం' యాప్ ను సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రారంభించారు. యాప్ సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూముందుగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వీలినం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు చెబుతూ టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ కి కూడా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయాన్ని సంస్థ స్వాగతిస్తూ రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలమనే విశ్వాసం తనకుందన్నారు. రెండేళ్లుగా ప్రజలకు ప్రజా రవాణా వ్యవస్థను దగ్గర చేసేందుకు ఎన్నో విప్లవాత్మక మార్పులకు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం శ్రీకారం చుట్టిందని, ప్రతి రోజు 45 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న సంస్థ మార్కెట్ లోని పోటీని దీటుగా ఎదుర్కోనేందుకు ఈ మధ్యకాలంలో అత్యాధునిక హంగులతో కూడిన 776 కొత్త బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆపై యాప్ ప్రయోజనాలను వివరిస్తూ అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే ఎస్ఆర్టీసీ బస్సుల సమాచారన్నంతా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఇకపై బస్సు ఎక్కడుందో, ఎప్పుడొస్తుందో అని వేచిచూడాల్సిన అవసరం లేదని, అత్యాధునిక ఫీచర్లు గల 'గమ్యం' యాప్ తో ఆర్టీసీ బస్సు మన వద్దకు రావడానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. "ప్రస్తుతం టీఎస్ఆర్టీసీకి చెందిన 4,170 బస్సులకు ట్రాకింగ్ సదుపాయం కల్పించాం. హైదరాబాద్ లోని పుష్పక్ ఎయిర్ పోర్ట్, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసులకు ట్రాకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. అదే విధంగా జిల్లాల్లో పల్లె వెలుగు మినహా అన్ని బస్సులకు ఈ సదుపాయం కల్పించబడింది. అక్టోబర్ నెల నుంచి మిగతా సర్వీసులన్నింటికీ ట్రాకింగ్ సదుపాయాన్ని అనుసంధానం చేయబోతున్నాం. గమ్యం' యాప్ ద్వారా ఆరంభ స్థానం నుంచి గమ్యస్థానం వరకు ఏఏ బస్సులు ఏఏ సమయాల్లో అందుబాటులో ఉన్నాయో తెలుసుకోవచ్చు. డ్రైవర్, కండక్టర్ వివరాలు అందులో కనిపిస్తాయి. సిటీ బస్సులకు రూట్ నంబర్ ఎంటర్ చేసి బస్సు ఎక్కడుందో పసిగట్టొచ్చు. దూరప్రాంత సర్వీసులకు రిజర్వేషన్ నంబర్ ఆధారంగా బస్సుల ను ట్రాకింగ్ చేయొచ్చు. ఈ యాప్ ద్వారా సమీపంలోని బస్టాప్ లను తెలుసుకోవచ్చు. ఆ సమాచారంతో జర్నీని ప్లాన్ చేసుకోవచ్చు." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ తెలిపారు.

## అధిక శ్రావణమాసం కావడంతో

# మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

### ముక్కంటి క్షేత్రంలో భక్తుల సందడి

### శ్రీశైలం ఆలయ ఈవో లవన్న క్యూ కాంప్లెక్స్ పై ప్రత్యేక దృష్టి





శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైలంలోఅధిక శ్రావణమాసం సందర్భంగా మల్లన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు అధిక శ్రావమాసంలో ఆదివారం పైగా వరుససెలవు కూడా కలసిరావడంతో క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది ఇరు తెలుగు రాష్ట్రల నుండే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సైతం శ్రీశైల ముక్కంటి క్షేత్రానికి చేరుకుని వేకువజామునే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తి భావంతో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు భక్తుల రద్దీ దృష్ట్యా అధిక శ్రావణమాసం ప్రభుత్వ సెలవులు, మరోపక్క వేకువ జామున నుంచే ఆలయ క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో ఎస్.లవన్న తెలిపారు.

# వరద ప్రాంతాల్లో అంటువ్యాధుల ప్రభావం అధికం :డాక్టర్ చిత్రా.సి.ఐరావతం







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా రోటరీ క్లబ్ వారి సహయక బృందాలు ఆయా ప్రాత్తాలలో విస్తృతంగా పర్యటిస్తు తగు జాగ్రత్తలను తీసుకుంటున్నాయని డిస్ట్రిక్ట్ ఎకనామిక్ అండ్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్.చిత్రా.సి.ఐరావతం తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయని, ఇప్పుడిప్పుడే కాస్త వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురద మయమైన ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో సాగుతున్న సహాయక, పునరావాస చర్యలపై క్షేత్రస్థాయిలో రోటరీ క్లబ్ సహయక బృందాలు పనిచేస్తు వరద ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సహయక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బురదమయమైన ప్రాంతాల్లో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటు బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందే లక్ష్యంతో తమ సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా వరదల ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజారోగ్యం, శ్రేయస్సును కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. వరద తాకిడి, ముంపునకు గురైన ప్రాంతాల్లో రోటరీ క్లబ్ సహయక బృందాలు పర్యటిస్తు అంటువ్యాధులపై హెచ్చరికలు చేస్తు ప్రభుత్వ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాగే వరదల్లో చిక్కుకుని సర్వస్వం కోల్పోయిన ప్రజలకు ఆహారం, తాగు నీరు,అవసరమైన మేరకు మందులను అందించారని, భారీ వర్షాలతో చెరువులు తెగడం, రహదారులు, బ్రిడ్జ్ లు కోతకు గురికావడంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భయంకరంగా మారి కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా ద్వంసమవడంతో సమాచార, సంభందాలు తెగిపోయాయని, అయతే ఇప్పిడిప్పుడే అన్ని వ్యవస్థలు సర్దుకుంటున్నాయని తెలిపారు. వరదలు తగ్గుముఖం పట్టడంతో లోతట్టు ప్రాంతాలలో అంటువ్యాధులు తీవ్రంగా ప్రభలే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు తగ్గి పరిస్థితులు కుదుటపడుతున్నందున ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా మంపు ప్రాంతాలలో బురద, చెత్తను తొలగిస్తు, బ్లీచింగ్ పోడర్ చల్లించడంతో పాటు బాధితులకు అవసరమైన మేరకు మందులు అందిస్తున్నట్లు డాక్టర్.చిత్రా సి.ఐరావతం తెలిపారు. ఈ సహయక కార్యక్రమాలలో రోటరీ క్లబ్ బృందం సభ్యులు అసిస్టెంట్ గవర్నర్ ఆర్టీఎన్.మేధా, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్.ఆర్టీఎన్.అనితా, ప్రసిడెంట్స్. ఆర్టీఎన్.కళ్యాణి, ఆర్టీఎన్. రంజిత్, అసిస్టెంట్ గవర్నర్ అర్టీఎన్ కోటేశ్వర్ రావ్ తదితరులు పాల్గన్నారని డాక్టర్ చిత్రా.సి.ఐరావతం తెలిపారు.

# కోడిపందాలస్థావరంపై మల్కాజిగిరి ఎస్ఓటిపోలిసుల దాడి



కాప్రా (ప్రశ్న న్యూస్) చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిచిన్నచర్లపల్లిలో కోడిపందాల స్థావరంపై మల్కాజ్గిరి ఎస్ఓటి పోలీసులు చర్లపల్లి పోలిసుల సహాయంతో దాడి చేసి ముగ్గరు 1).వుల్లమగుంట సుబ్బారావు 50(సం), 2).కటికెల చిన్నబాబు 35(సం), 3),పూడి సురేష్ 34(సం),వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి ఆరు కోడికత్తులు, రెండు పందెం కోళ్లు, 11.600వేల రూపాయలనగదు నాలుగు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.విచారణ నిమిత్తం చర్లపల్లి పోలీసులకు అప్పగించిన ఎస్ఓటి పోలీసులు.

# అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీలక్ష్మీ గణపతి పారాయణ చండీహెూమం



**భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్)** ఎంసిఆర్ కాలనీలోని శ్రీవాణీ గాయత్రి బ్రాహ్మణ భవన్ లో శ్రీలక్ష్మీ గణపతి, చండీ పారాయణ సమేత లక్ష్మీ గణపతి చండీరుద్ర హెూమాలను అత్యంత భక్తి శ్రద్దలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని తెలంగాణ వైధిక కార్యక్రమ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పి.శ్రీరాంశర్మ తెలిపారు.గత మూడు రోజుల పాటు నిర్వహించిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హెూమాలు, సంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం హర్షధాయకమని, ఆదివారం నాడు నిర్వహించిన ముగుంపు ఉత్సవాలలో శ్రీ లక్ష్మీ గణపతి చండీ పారాయణ నవగ్రహ హెూమాలు, పూర్ణాహుతితో ఈ కార్యక్రమాలను విజయవంతంగా ముగించామని తెలుపుచు ఆఖరి రోజు నిర్వహించిన చండీ హెూమంలో అమ్మవారు సాక్షాత్కరించడం ఒక అరుదైన అద్బుత దృశ్యమని తెలిపారు.మూడు రోజుల పాటు లోక కళ్యాణార్థం నిర్వహింహించిన ఈ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా. పరోక్షంగా పాల్గోన్న వారికి, అమ్మ అనుగ్రహం సదా ఉంటుందని తెలిపారు.

# చంద్రబాబును నమ్మవద్దు

## మూడు జిల్లాల జోనల్ ఇంచార్జి సయ్యద్ హంజా హుస్సైనీ

- ఎప్పుడు ఎన్నికలొచ్చినా
- జగన్ మోహన్ రెడ్డి ని సీఎం గా చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి
- వైసీపీ రాష్ట కార్యదర్శి మగ్ధూమ్.
- మైనారిటీలందరూ ఐక్యంగా ఉండి ప్రతిపక్షాలను ఓడించాలి
- షేక్ మొబీన్ కోట ఎంపీటీసీ







**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్** గూడూరు: పట్టణంలోని వైసీపీ మైనారిటీ కార్యాలయం నందు రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్ ఆధ్వర్యంలో జరిగిన మైనారిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా తిరుపతి నెల్లూరు కడప జిల్లాల జోనల్ ఇంచార్జి సయ్యద్ హంజా హుస్సేని పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ మాట్లాడుతూ వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వి. ఖాదర్ బాషా సారథ్యంలో హర్ దిల్ మే వై యస్ ఆర్ హం సబ్ జగన్ కే సాత్ అనే బృహత్తరమైన కార్యక్రమం రాష్ట్రం మొత్తం మొదలయిందని అందులో భాగంగా నేడు గూడూరు నియోజకవర్గంలో హంజా భాయ్ విచ్చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఒక్కటే ముస్లిం మైనార్టీలకు జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కొత్తగా ఏమైనా సమస్యలు వున్నాయా అని తెలుసుకొని వారికి అండగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసాను కలిగిస్తూ నియోజకవర్గంలోని అన్ని మసీదుల సందర్శన చేసి ఆ ప్రాంత ముస్లింలతో మాట్లాడి వారికి అవసరమైనవి ప్రభుత్వం ద్వారా అందించే కార్యక్రమం హర్ దిల్ మే వై యస్ ఆర్ హం సబ్ జగన్ కే సాత్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. జోనల్ ఇంచార్జి సయ్యద్ హంజా హుస్సేనీ మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ముస్లిం మైనారిటీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో చంద్రబాబు విద్వేషకరమైన ప్రసంగాలతో రెచ్చగొడుతూ సామాన్య ప్రజలు పోలీసులు ఇబ్బంది పడ్డ సందర్భాన్ని చూసాం ఇక రాబోయే రోజుల్లో అధికార దాహంతో ఇంకా ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తారని ప్రజలందరూ సంయమనం పాటించి చంద్రబాబు కుట్రలను త్రిప్పి కొట్టాలని కోరారు.కోట ఎంపిటీసీ మైనారిటీ నాయకులు షేక్ మొబీన్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశానుసారం గూడూరు నియోజకవర్గంలో కి అడుగుపెట్టిన హర్ దిల్ మే వై ఎస్ ఆర్ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు అభిమానుల సహకారంతో దిగ్విజయంగా పూర్తి చేస్తామని తెలిపారు. అదే విధంగా ముస్లిం మైనారిటీలకు ఏ సమస్యలున్నా మా దృష్టికి తీసుకువస్తే శాసన సభ్యుల వారి సహాయ సహకారంతో పరిష్కరిస్తామన అన్నారు ముస్లిం మైనారిటీలకు మేలు చేసే ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు కానీ టీడీపీ మాత్రం ఎప్పటికప్పుడు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వం పై ప్రజలకు విద్వేషాన్ని కలిగించే రీతిలో ప్రవర్తిస్తుందని అన్నారు కాని ప్రజలెవ్వరు చంద్రబాబు గారిని పచ్చ మీడియా ని నమ్మడానికి సిద్ధంగా లేరని అన్నారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ముస్లిం మైనారిటీలకు పెద్ద పీట వేసిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప వేరేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలనందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు వెళుతున్నారని అలాంటి ప్రజాదరణ పొందిన నేతను ఓడించేందుకే అన్ని పార్టీలు ఒక్కటై జగన్ మీదకు వస్తున్నాయని కావున ప్రజలారా వారందరికీ ఓటు అనే ఆయుధంతో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హంజా హుస్సేనీ, మగ్దూమ్,మొబీన్ బాషా,జలీల్,అర్షద్, బాబు,జమీర్,షబ్బీర్,ఖాదర్,అల్లా బక్షు,బాబులు భాయ్, కరిముల్లా,నాజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు, త్రివర్ణ పతాకం



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** హర్ ఘర్ తిరంగ అంటే ప్రతి ఇల్లు, త్రివర్ణ పతాకం. ఇది భారతదేశంలోని దేశభక్తి కార్యక్రమం,ఇది ప్రతి ఇంటిని జాతీయ జెండాను ప్రదర్శించమని ప్రోత్సహిస్తుంది, పౌరులలో ఐక్యత గర్వాన్ని పెంపొందిస్తుంది. దేశం యొక్క గుర్తింపు మరియు విలువలకు బలమైన సంబంధాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమంలో భాగంగా బి జె పి డివిజన్ అధ్యక్షులు కన్నూరి క్రాంతికుమార్ పిల్లలతో కలిసి జాతీయ జెండాను తన ఇంటి పైన ఎగరవేయడం జరిగింది.

# హిమాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు.. విరిగిపడుతున్న కొండచరియలు.. నిలిచిన రాకపోకలు



షిమ్లా: హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. ఎడతెరపి లేని వర్షాల కారణంగా పలు చోట్ల కొండ చరియలు విరిగిపడుతున్నాయి. దాంతో రహదారులపై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. మండి జిల్లాలో వర్షాల ప్రభావం మరింత తీవ్రంగా ఉన్నది. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి.

బిలాస్‌పుర్ జిల్లాలోనూ పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దాకేష్‌లో కొండలపై నుంచి మట్టి, రాళ్లు దొర్లిపడి జాతీయ రహదారి 205పై రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని బిలాస్‌పుర్ జిల్లా యంత్రాంగం తెలిపింది. మరోవైపు మండి నుంచి షిమ్లాకు వెళుతున్న హిమాచల్‌ప్రదేశ్ ఆర్టీసీ బస్సు లోయలో పడి నలుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. మరో 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సోలన్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి షిమ్లా-కల్కా మార్గంలో జాతీయ రహదారి 5ను పూర్తిగా మూసివేశారు. మరమ్మతుల అనంతరం ఈ మార్గంలో రాకపోకలను పునరుద్ధరించగా మరోసారి కొండ చరియలు విరిగిపడటంతో మరోసారి మూసేయాల్సి వచ్చింది. ఆ రాష్ట్రంలో ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో భారత వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.

# దక్షిణాఫ్రికాలో ఘనంగా ఇండియాడే.. స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆశ సభ్యులు



హైదరాబాద్: దక్షిణాఫ్రికాలో ఉన్న ప్రవాస భారతీయులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సౌతాఫ్రికాలో ఇండియాడే సందర్భంగా స్వతంత్ర సంబురాలలో ఆంధ్ర అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ అధ్యక్షుడు రాజు జయప్రకాశ్ కుప్పు మాట్లాడుతూ.. ఆనందోత్సాహాలతో 3 రోజులపాటు జరుపుకునే సంక్రాంతి, దసర పండుగలు హిందువుల ముఖ్యమైన పండుగలని చెప్పారు. తొమ్మిది రోజులపాటు దేవీ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారని, పదో రోజున విజయ దశమిని అందరితో కలసి జరు దసరా వేడుకను జరుపుకుంటామన్నారు. ఈ పండగ ప్రాముఖ్యతను వివరిస్తూ ఆశ సభ్యులు స్వతంత్ర సంబరాలలో ప్రదర్శన చేశారని తెలిపారు. కాగా, వాండరర్స్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల ప్రజలు హాజరయ్యారు. వారివారి రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శించారు. ఆశ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎక్స్ (ట్విటర్) కఠిన చర్యలు..

# రెండు నెలల్లో 24 లక్షల ఖాతాలు బ్లాక్

న్యూఢిల్లీ: నిబంధనలను ఉల్లంఘించిన వినియోగదారులపై ఎక్స్ (ట్విటర్) కఠిన చర్యలు తీసుకుంటోంది. గత జూన్, జూలై నెలల్లో రికార్డు స్థాయిలో 23,95,495 మంది ఖాతాలను బ్లాక్ చేసినట్లు తాజాగా వెల్లడించింది. బ్లాక్ చేసిన వాటిలో చిన్నారులపై లైంగిక దోపిడీకి సంబంధించినవి, అశ్లీలతను ప్రోత్సహించే ఖాతాలే ఎక్కువగా ఉన్నాయి. అంతకుముందు కూడా మే 26 నుంచి జూన్ 25 మధ్య నెల రోజుల వ్యవధిలో 5,44,473 హ్యాండిళ్లను ఎక్స్ బ్లాక్ చేసింది. తాము ఇప్పటివరకు బ్లాక్ చేసిన ఖాతాల్లో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్నవి 1,772 ఉన్నాయని వెల్లడించింది. కేంద్ర సర్కారు తీసుకొచ్చిన నూతన ఐటీ చట్టాలకు అనుగుణంగా ఎక్స్ చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వినియోగదారులపై తీసుకున్న చర్యలు, వినియోగదారుల ఫిర్యాదులకు తాము చూపించిన పరిష్కారాలను వివరిస్తూ ఎక్స్ ప్రతి నెలా నివేదికలను విడుదల చేస్తున్నది.

# బీహార్ సీఎం నితీశ్‌కు చదువు రాదు..

### ఆయన చదివింది తొమ్మిదో తరగతే: ప్రశాంత్ కిషోర్



పట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. కేవలం 9వ తరగతి మాత్రమే చదివిన నితీశ్ కుమార్.. ఇక ముందూ సీఎంగా కొనసాగేందుకు బీహార్‌లో నిరక్షరాస్యత మరింత పెరగాలని కోరుకుంటున్నారని ఆరోపించారు. చదువురాని వాళ్లైతేనే చదువురాని తనకు ఓట్లేస్తారనేది నితీశ్ ఆలోచన అని ఎద్దేవా చేశారు. బీహార్ రాష్ట్రం కూలీల రాష్ట్రంగా మిగిలిపోవడానికి సీఎం నితీశ్ కుమారే బాధ్యుడని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి నితీశ్ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. నితీశ్‌కు చదువు రాదని, కావాలంటే ఆయనను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రశ్నించండని మీడియా ప్రతినిధులను కోరారు. ఆయన కచ్చితంగా మీ ప్రశ్నను దాటవేస్తారని అన్నారు

# రాజకీయ లబ్ధి కోసమే ఎన్నికల ముందు పోలీసు బదిలీలు

- పోలీస్ ట్రాన్స్‌ఫర్ లపై ఈసీ దృష్టి
- ఎన్నికల వేళ జరిగిన పోలీసు బదిలీలపై నజర్
- మాజీ ఐపీఎస్‌లు, నిఘా వర్గాల సహకారానికి యోచన
- కోడ్ అమలైన తర్వాత పూర్తిస్థాయిలో ప్రక్షాళణ

**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** మరో నాలుగు నెలల లోపే రాష్ట్రంలోఎన్నికలు జరగనున్న నేపద్యంలో పోలీస్‌శాఖలో భారీ ఎత్తున జరిగిన బదిలీలపై ఎన్నికల సంఘం (ఈసీ) దృష్టి పెట్టింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ లాంగ్ స్టాండింగ్‌గా వివిధ శాఖల్లో ఉన్న అధికారుల బదిలీకి ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే పోలీస్‌శాఖ విషయానికి వచ్చేసరికి కొందరు రాజకీయ నేతలు దీనిని తమకు అనుకూలంగా మార్చుకున్నారనే విషయం ఈసీ దృష్టికి వచ్చింది. దీంతో కొత్త స్థానాల్లోకి వచ్చిన వారితో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడం సాధ్యం కాదనే భావనలో ఈసీ ఉన్నట్టు సమాచారం. ఈ వ్యవహారంపై మాజీ ఐపీఎస్‌లతో పాటు నిఘా వర్గాల ద్వారా సమాచారం సేకరిస్తోంది. ఎలక్షన్ షెడ్యూల్ తర్వాత కోడ్ అమలులోకి వస్తుంది. ఆప్పుడు ప్రస్తుతం జరిగిన బదిలీల్లో అనేక స్థానాలలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉన్నట్లు ఈసీ భావిస్తున్నట్టు సమాచారం.

### ఈసారి గతానికి భిన్నంగా ఈసారి ఎందుకు..

పోలీసు విభాగంలో బదిలీలు సర్వసాధారణం. నిర్ణీత కాల పరిమితితో బదిలీలు జరుగుతునే ఉంటాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బదిలీల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే ఈసారి గతానికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఒకే పోస్టులో లాంగ్ స్టాండింగ్‌లో ఉన్న అధికారులతో పాటు, భారీ సంఖ్యలో పదోన్నతుల నేపథ్యంలో నాన్‌కేడర్ ఎస్పీ నుంచి ఇన్‌స్పెక్టర్ వరకు భారీ సంఖ్యలో అధికారులకు స్థానచలనం తప్పలేదు.సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈసారి స్టేషన్ హౌస్‌ఆఫీసర్లుగా ఉండే ఎస్‌ఐ పోస్టుల నుంచి నాన్‌కేడర్ ఎస్పీల వరకు అన్నింటిలోను రాజకీయ నాయకుల ప్రమేయం ఎక్కువైంది. ఓ అధికారి సమర్థత ఆధారంగా కాకుండా ఆయనకు ఎక్కడ పోస్టింగ్ కావాలో అక్కడి రాజకీయ నాయకులు ఇచ్చే సిఫార్సుల ఆధారంగా పోస్టింగ్ లభించింది. ఫోకల్ పోస్టులుగా పిలిచే శాంతి భద్రతల విభాగంతో పాటు మరికొన్ని కీలక వింగ్స్‌లో ఇదే పరిస్థితి నెలకొందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### కొన్ని పోస్టుల్లో బదిలీల బంతాట..

తమ సామాజిక వర్గం కాదనో, విధేయులుగా ఉండరనో, ముక్కుసూటి అధికారులని భావించిన వారి బదిలీల విషయంలో బంతాట తప్పలేదు. పోస్టింగ్ వచ్చినవారు, ఆ పోస్టులో చేరకుండా, చేరినా ఆ సీట్లలో కూర్చోకుండా, కూర్చున్నా ఒక్కరోజు కూడా విధులు నిర్వర్తించకుండా అన్ని ప్రయత్నాలు చేశారు. పెద్ద స్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చి తమకు అనుకూలమైన వారికి పోస్టింగ్ ఇప్పిస్తు కొత్తగా వచ్చిన అధికారులను బదిలీ అయ్యేలా చేసి తమ పంతం నెగ్గించుకున్నారు.

### ప్రత్యేక బృందాలతో వివరాల సేకరణ..

రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగానే గత నెలలో హైదరాబాద్‌కు వచ్చిన ఎన్నికల సంఘం అధికారులు పోలీసు సహా వివిధ విభాగాలతో భేటీ అయ్యారు. పోలీస్‌శాఖలో రాజకీయ నేతల సమ్మతి, సిఫార్సు ఆధారంగా పోస్టుల్లోకి వచ్చిన వారి ప్రభావం ఎన్నికల ప్రక్రియపై ఉంటుందని ఈసీ గుర్తించింది. దీనిపై వివరాలు సేకరించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపనున్నట్టు తెలిసింది. వీటిలో మాజీ ఐపీఎస్ అధికారులతో పాటు నిఘా వర్గాలకు చెందిన వారు ఉంటారని సమాచారం.

### రాష్ట్రంలో వివాదాస్పదమైన బదిలీల్లో కొన్ని..

మహబూబాబాద్ జిల్లాలోని ఓ డివిజన్‌లో ముగ్గురు డీఎస్పీలు నాలుగుసార్లు బదిలీ అయ్యారు. ఇవి కేవలం పక్షం రోజుల వ్యవధిలో చోటు చేసుకున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ డీఎస్పీ పోస్టింగ్ వివాదాస్పదమైంది.

అక్కడకు వచ్చిన అధికారిని కొన్ని రోజుల్లో మార్చేశారు. ఆయన స్థానంలో అక్కడే ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి, ఇటీవలే పదోన్నతి పొంది, రేంజ్‌కు వెళ్లిన అధికారిని తీసుకొచ్చారు. నిజామాబాద్ జిల్లాలో ఓ అధికారి ఏడాది క్రితమే డీఎస్పీగా ఓ డివిజన్‌లో చేరారు. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ మధ్య విభేదాలతో ఈయన బదిలీ అయ్యారు. దీంతో ఎమ్మెల్యే పట్టుపట్టి మరీ తనకు అనుకూలమైన పాత అధికారినే తెచ్చుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లలో ఎస్‌ఐ నుంచి ఏసీపీ వరకు అనేక పోస్టింగులు వివాదాస్పదమయ్యాయి. హైదరాబాద్‌లోని ఓ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ రాజకీయ ఒత్తిళ్లతో విధులు నిర్వర్తించ లేకపోయారు. చివరకు ఈయన బదిలీ కాగా, నేతలకు అనుకూలమైన వ్యక్తికే పోస్టింగ్ వచ్చింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఓ ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన అధికారి తన పలుకుబడితో అదే సబ్‌డివిజన్‌లోని మరో పోలీస్‌స్టేషన్‌కు మారారు. స్థానిక నేతల అండదండలతోనే ఇది సాధ్యమైందని తెలుస్తోంది.

# రానున్న రోజుల్లో దేశాన్ని కదిలించనున్న దళితబంధు: మంత్రి తలసాని

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీ నాయకులు కండ్ల ముందున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు చూడలేని కబోదులని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యాలయం పక్కనే రెండు పడక గదుల ఇండ్లు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజలు బాగుండాలని కోరుకునే గొప్ప మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. నాలుగున్నరేండ్లుగా కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 45 సంవత్సరాలకు పైగా అధికారంలో ఉండి రాష్ట్రానికి, ప్రజలకు ఏం ఒరగబెట్టారో చెప్పే దమ్ము కాంగ్రెస్ నాయకులు ఉందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీశ్ రావును విమర్శించడం దయ్యాలు వేదాలను వల్లించినట్లే ఉందని విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయమాటలతో ప్రజల్లోకి వస్తున్నారని, డ్రామాలు షురూ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితబంధు పథకం రానున్న రోజుల్లో దేశాన్నే కదిలిస్తుందని జోస్యం చెప్పారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో దళితబంధు అమలు చేయాలని డిమాండ్ మొదలైందన్నారు.

# ప్రియుడికి పెళ్లైన తర్వాత కిడ్నాప్ చేసి

### తాళి కట్టించుకున్న ప్రియురాలు.. చివరికి ఏమైందంటే..!

చెన్నై: ఓ యువతి, యువకుడు చాలా కాలంపాటు ప్రేమించుకున్నారు. దాదాపు ఏడేళ్లపాటు వారి ప్రేమాయణం కొనసాగింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి. చిన్నచిన్న గొడవలు జరిగి ఇద్దరూ ఒకరికొకరు దూరమయ్యారు. ఆ తర్వాత ప్రియుడు మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రియురాలు తన ప్రియుడిని కిడ్నాప్ చేసి బలవంతంగా తాళి కట్టించుకుంది. అచ్చం టీవీ సీరియల్స్‌లో లేడీ విలన్‌లను గుర్తుకుతెస్తున్న ఈ హార్డ్‌కోర్ లవ్‌స్టోరీ చివరికి ఆ ప్రియురాలిని కటకటాలపాలు చేసింది.వివరాల్లోకి వెళ్తే.. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పార్తిబన్, వెళ్లూర్ జిల్లాలోని రాణిపేటకు చెందిన యువతి సౌందర్య ఇద్దరూ ప్రేమికులు. దాదాపు ఏడేళ్లపాటు వారి ప్రేమాయణం కొనసాగింది. ఆ తర్వాత పార్తిబన్‌కు, సౌందర్యకు మధ్య విభేదాలు వచ్చి విడిపోయారు. ఈ క్రమంలో పార్తిబన్ ఇటీవల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు.ఈ విషయం అతని ప్రియురాలు సౌందర్యకు తెలియడంతో తట్టుకోలేకపోయింది. తాను పార్తిబన్‌ను మర్చిపోలేకపోతున్నానని, అతడినే పెళ్లి చేసుకుంటానని ఇంట్లో వాళ్లతో చెప్పింది. ఎలాగైనా పార్తిబన్‌తో తనకు పెళ్లి చేయాలని తల్లి ఉమను కోరింది. అనంతరం సౌందర్య తన తల్లి ఉమ, బంధువులు రమేశ్, శివకుమార్‌లతో కలిసి పార్తిబన్ కిడ్నాప్‌కు స్కెచ్ వేసింది.రోజూ పార్తిబన్ ఆఫీస్‌కు బయలుదేరే సమయాన్ని గమనించి శుక్రవారం ఉదయం అతని ఇంటి సమీపంలో కారులో కాపుగాశారు. అతను బయటికి రాగానే బలవంతంగా కారులో ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి నేరుగా కాంచీపురంలోని ఓ ఆలయానికి తీసుకెళ్లి సౌందర్య మెడలో తాళి కట్టించారు. ఇంతలో తన భర్త కిడ్నాప్‌కు గురయ్యారంటూ పార్తిబన్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పార్తిబన్ భార్య ఫిర్యాదు ఆధారంగా ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనా ప్రాంతంలోని సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులు పార్తిబన్ మాజీ ప్రియురాలు, ఆమె బంధువులుగా గుర్తించారు. అనంతరం నిందితులు ముగ్గురిని వెతికి అదుపులోకి తీసుకున్నారు. పార్తిబన్‌ను వారి నుంచి విడిపించారు.

### శరద్ పవార్, అజిత్ రహస్య భేటీ.. ఎన్సీపీ నేతలు ఏమన్నారంటే?

ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ తిరుగుబాటు నేత అజిత్ పవర్, ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ శనివారం రహస్యంగా సమావేశమయ్యారు . పూణె కోరేగావ్ పార్క్ ప్రాంతంలో ఉన్న ఒక వ్యాపారవేత్త నివాసంలో వారిద్దరూ కలుసుకున్నారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు కారులో ఆ ఇంటికి వచ్చిన శరద్ పవార్ సాయంత్రం 5 గంటలకు అక్కడి నుంచి తిరిగి వెళ్లారు. అనంతరం సాయంత్రం 6.45 గంటలకు అజిత్ పవార్ మీడియా కంటపడకుండా అక్కడి నుంచి జారుకున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారవేత్త ఇంట్లో రహస్యంగా కలుసుకున్న శరద్ పవార్, అజిత్ పవార్ సుమారు ఐదు గంటలపాటు ఏం మాట్లాడుకున్నారు అన్నదానిపై సస్పెన్స్ నెలకొన్నది. మహారాష్ట్ర రాజకీయాలు మరో మలుపు తిరుగుతాయా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇదేమీ రహస్య మీటింగ్ కాదని ఎన్సీపీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మీడియాతో ఆదివారం అన్నారు. అజిత్ పవార్‌తో కలిసి తాను కూడా అక్కడికి వెళ్లినట్టు తెలిపారు. అయితే తాను త్వరగా అక్కడి నుంచి వెళ్లిపోయానని చెప్పారు. ఈ నేపథ్యంలో శరద్ పవార్, అజిత్ పవార్ మధ్య ఏం సంభాషణ జరిగిందో అన్నది తనకు తెలియదన్నారు. అలాగే ఎన్సీపీ చీలిపోలేదని, తమ అధినేత శరద్ పవార్ అని మరోసారి స్పష్టం చేశారు.

# డబ్లిన్‌లో భగినీహస్త భోజనం.. పాల్గొన్న భారతీయులు

ఐర్లాండ్ డబ్లిన్ నగరంలోని సెయింట్ కాథరిన్ పార్క్‌లో ప్రవాస భారతీయులు భగినీహస్త భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 70 మందిపైగా ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష పులవర్తి, చిన్నారి లక్ష్మి హాసిని ఆలపించిన భక్తి గీతాలు అందరినీ అలరించాయి. రేడియో జాకీ అంకిత పవన్ కార్యక్రమానికి వ్యాఖ్యాత వ్యవహరించారు. ఈ సందర్భంగా పిల్లలకు పద్యాలు, శ్లోకాలతో, తెలుగు భాషలో ప్రావీణ్యం, సాంప్రదాయ దుస్తులు మొదలగు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో అక్షద, చరిత, హాసిని, నీల్ అన్వయి, యజ్ఞశ్రీ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలు నిర్వహించారు. దివ్య మంజుల ఆధ్వర్యంలో జరిగిన కుటుంబ అన్యోన్యతకు సంబంధించిన పోటీల్లో భాస్కర్ బొగ్గవరపు దంపతులు బహుమతిని అందుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణ పోటీలో గ్రంధి మణి, లావణ్య-మణి దంపతులు గెలుపొందారు. అనంతరం మహేశ్ అలిమెల్ల, గిరిధర్, శ్రీనివాస్, రామ మణికంఠ, అన్వేష్ సహకారంతో విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని వీరమల్లు కల్యాణ్, అనిత, మాధవి, హిమబిందు, దివ్య మంజుల, లావణ్య, గిరిధర్, సతీశ్ మేడా ఆధ్వర్యంలో జరుగగా.. కార్యక్రమానికి నరేంద్ర కుమార్ నారంశెట్టి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ కుటుంబంగా నివసించాలని పిలుపునిచ్చారు. ఐర్లాండ్‌లో తొలిసారిగా కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాక్‌ప్యాక్‌లో పెంపుడు పిల్లితో స్కూటర్‌పై ప్రయాణించిన మహిళ

బెంగళూర్ : కుక్కలు, పిల్లులు, పక్షులు ఇలా పెంపుడు జంతువులు మన జీవితాల్లో పెనవేసుకుపోయాయి. అవి మన స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యుల్లా మనలో కలిసిపోయాయి. అయితే నేటి ఆధునిక జీవనశైలి, రోజువారీ పనుల ఒత్తిళ్లలో వాటి ఆలనాపాలనా చూసే తీరిక ఎవరికీ ఉండటం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా ఓ మహిళ వినూత్న ఆలోచనను ఆచరణలో పెట్టింది. బెంగళూర్‌కు చెందిన ఓ మహిళ స్కూటర్‌పై బ్యాక్‌ప్యాక్‌లో పెంపుడు పిల్లిని వెంటతీసుకుని కార్యాలయానికి వెళుతున్న వీడియో నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ వీడియోలో మహిళ బ్యాక్‌ప్యాక్‌లో కూర్చున్న పిల్లి ఎంతో చురుకుగా కనిపించింది. ఈ వీడియోను తొలుత సోషల్ మీడియా యూజర్ అనిర్బన్ రాయ్ దాస్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. మీ స్నేహితులను మీ వెంట తీసుకుని వెళ్లడం పని ప్రదేశానికి చేరుకునే సరైన విధానం..ఈ క్యూట్ ఐడియా తన కంటపడగానే స్నేహితులతో పంచుకోవాలనిపించిందని, ఇది తన దృష్టిని ఆకర్షించిందని వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంది. పెంపుడు జంతువులతో తమకున్న అనుబంధాన్ని పలువురు యూజర్లు కామెంట్స్ సెక్షన్‌లో రాసుకొచ్చారు.

# 'ఈ నాటకాలు ఆపండి, లేకపోతే'.. సీమా హైదర్ సినిమాపై ఎంఎన్‌ఎస్ నేత హెచ్చరిక

ముంబై: దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ మహిళ సీమా హైదర్ బాలివుడ్ సినిమాలో నటించడంపై మహారాష్ట్రలోని రాజ్ ఠాక్రేకు చెందిన మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) స్పందించింది. ఈ నాటకాలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ పార్టీ నేత హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని భర్తను వీడి తన పిల్లలతో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చేరిన సీమా హైదర్, ప్రియుడు సచిన్ మీనాతో కలిసి ఉంటున్నది. ఈ నేపథ్యంలో వారిద్దరి లవ్ స్టోరీపై 'కరాచీ టు నోయిడా' పేరుతో నిర్మాత అమిత్ జానీ సినిమా తీస్తున్నారు. సీమా హైదర్ షూటింగ్‌లో పాల్గొన్న వీడియో క్లిప్ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, ఎంఎన్‌ఎస్ నేత అమేయా ఖోప్‌కర్ దీనిపై స్పందించారు. భారతీయ సినీ పరిశ్రమలో పాకిస్థాన్ పౌరులకు స్థానం లేదని అన్నారు. దీనిపై తాము గట్టిగా నిలబడతామని తెలిపారు. భారత్‌లో ఉంటున్న పాకిస్థాన్ మహిళ సీమా హైదర్ ఐఎస్‌ఐ ఏజెంట్ అన్న వదంతులు కూడా ఉన్నాయని చెప్పారు. అలాగే సినీ పరిశ్రమలో హైప్ కోసం సీమా హైదర్‌ను నటిగా మార్చడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ దేశద్రోహ నిర్మాతలకు సిగ్గులేదా? అని ప్రశ్నించారు. సినిమా నాటకానికి తక్షణం ముగింపు పలకాలని అన్నారు. లేకపోతే ఎంఎన్‌ఎస్ చర్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. అమేయా ఖోప్‌కర్ ఈ మేరకు మరాఠీలో ట్వీట్ చేశారు.

## హస్తం నేతలను గందరగోళానికి గురిచేస్తున్నది.

**– ఎటు తేల్చని బీఆర్ఎస్ – వ్యూహంలో భాగమేనా**

బీఅర్ఎస్ పార్టీతో పొత్తు ఇంకా కొనసాగుతునే ఉన్నదని, ఎన్నికల సమయం దగ్గర పడే నాటికి సీట్ల సర్దుబాటు అంశాలు కొలిక్కి వస్తాయని సీపీఐ , సీపీఎం నేతలు పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. కేసీఆర్ తో సమావేశమైతే అన్ని విషయాలపై స్పష్టత వస్తుందని, అయితే కేసీఅర్ పిలుపు కోసం ఎదురు చూస్తున్నట్లు రెండు పార్టీల రాష్ట్ర నాయకులు పలుమార్లు క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు పార్టీలు కలిసి చెరి ఐదు సీట్లపై కన్నేశాయి. అయితే గులాబీ బాస్ వీరికి అన్ని సీట్లు ఇచ్చే యోచనలో లేరని సమాచారం. అందుకే ఆయన ఈ విషయాన్ని నాన్చుతున్నారని వార్తలు వస్తున్నాయి. రాష్ట్రంలో పలు రిజర్వుడు స్థానాలతో పాటు జనరల్ సెగ్మెంట్లలోను సీపీఐ, సీపీఎం పోటీ చేయాలనుకుంటున్నాయి. కొత్తగూడెం, వైరా, హుస్నాబాద్, మునుగోడు నియోజకవర్గాల్లో పోటీ చేయాలని సీపీఐ భావిస్తుండగా భద్రాచలం, మధిర, పాలేరు, మిర్యాల గూడెం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలపై సీపీఎం కన్నేసింది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి లెఫ్ట్ పార్టీలతో పొత్తు అనివార్యమైతే సీట్ల సర్దుబాటుపై ఎలాగు చర్చలు జరుగుతాయి. అయితే లెఫ్ట్ పార్టీలు కోరే ఈ స్థానాల్లో ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు దాదాపు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా లెఫ్ట్ పార్టీలకు వీటిలో కొన్నింటిని కేటాయిస్తే సొంత పార్టీ నేతలకు సర్దుబాటు చేయడం ఇబ్బందికరంగా మారుతుంది. సర్వే రిపోర్టులకు అనుగుణంగానే నిర్ణయం ఉంటుందని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావ్ థాక్రే పలుమార్లు స్పష్టం చేశారు. సునీల్ కనుగోలు టీమ్ తో పాటు మరో రెండు థర్డ్ పార్టీ సర్వేలు కూడా జరుగుతున్నాయి. జాతీయ స్థాయి నుంచి వామపక్షాలతో పొత్తు పెట్టుకోవాలనే నిర్ణయం జరిగితే రాష్ట్రంలో ఎలాంటి గందరగోళం తలెత్తుతుందో అనే చర్చలు పీసీసీ స్థాయిలో జరుగుతున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో వామపక్షాల నుంచి ఎలాంటి సంకేతాలు రానప్పటికీ భవిష్యత్తులో జాతీయస్థాయి నుంచి అలాంటి పరిస్థితులు రావచ్చని హస్తం నేతల అభిప్రాయం పడుచున్నారు.మరి లెఫ్ట్ పార్టీలు ఎవరితో కలిసి నడుస్తాయో మరికొద్ది రోజుల్లో తెటతేల్లం కానుంది.

## 50% కమిషన్ వ్యాఖ్యలు

ప్రజలు 40% కమీషన్ ప్రభుత్వాన్ని గద్దె దించారు ఇప్పుడు మధ్యప్రదేశ్ ప్రజలు 50% కమీషన్ ప్రభుత్వాన్ని అధికారం నుండి తొలగిస్తారు' అని ట్వీట్ చేశారు. అటు, కాంగ్రెస్ నాయకులు కమల్ నాథ్‌లు, అరుణ్ యాదవ్‌లు ఇదే విధంగా పోస్టులు చేయడంతో దుమారం రేగింది.దీనిపై ఫిర్యాదులు అందుకున్న పోలీసులు కాంగ్రెస్ నేతలు ప్రియాంక గాంధీ వాద్రా, కమల్ నాథ్, అరుణ్ యాదవ్‌లపై కేసులు నమోదు చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయడానికే తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ నాయకులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ ఆరోపణలు నిరాధారమైనవని, ఆధారాలుంటే బయటపెట్టాలని ఆ రాష్ట్ర హెూం మంత్రి నరోత్తమ్ మిశ్రా డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలతో ఎంతో కాలం లబ్ది పొందలేరని మండిపడ్డారు. మరోవైపు, ఈ అంశంపై సీఎం శివరాజ్ సింగ్ కూడా స్పందిస్తూ వారి మాటల్లో నిజం లేదని చెప్పారు.ప్రియాంక గాంధీ పోస్టుకు సంబంధించిన వ్యక్తులపై గ్వాలియర్‌లోనూ కేసులు నమోదయ్యాయని అన్నారు. అదనపు డిప్యూటీ కమిషనర్ రామసనేహి మిశ్రా మాట్లాడుతూ ప్రియాంక వాద్రా, కమల్ నాథ్, అరుణ్ యాదవ్‌లపై సన్యోగితగంజ్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదుచేసినట్టు తెలిపారు. కాగా, మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా కేవలం 14 నెలలకే కూలిపోయింది. గ్వాలియర్ యువరాజు జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటు చేసి తన వర్గం ఎమ్మెల్యేతో కలిసి బీజేపీలో చేరారు. దీంతో మళ్లీ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది.

## గాజువాక నా నియోజకవర్గం

దోపిడీ చేసే వైసీపీని గెలిపించారని వ్యాఖ్యానించారు. జగన్ దోపిడీ చేస్తారని తెలిసినా 151 సీట్లు ఇచ్చారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన నెలలోనే భవన కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చానని, వెనక్కి తగ్గనని తెలిపారు. పోరాటం ఎలా చేయాలో ఉత్తరాంధ్ర తనకు నేర్పిందని పవన్ చెప్పారు. ఎన్నో పోరాటాలు చేస్తేనే విశాఖ స్టీల్ ప్లాంట్ వచ్చిందని, ఎంతోమంది ప్రాణాలు అర్పించారని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని, భూములిచ్చినవారిలో ఇంకా సగం మందికి పరిహారం కూడా రాలేదని గుర్తు చేశారు. పరిశ్రమల కోసం భూములు ఇచ్చినవారు రోడ్డుపై పడ్డారన్నారు. ప్రజల కోసం నిలబడలేని వాళ్లు రాజకీయాల్లోకి రావొద్దని సూచించారు. 2018లో ఇక్కడి ఎంపీపై రౌడీషీటర్ ఉందని, రౌడీషీటర్‌ను ఎంపీగా ఎన్నుకుంటే ప్రజల కోసం వారేం చేస్తారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెప్పే దమ్ము రౌడీషీటర్లకు ఉంటుందా? అని ప్రశ్నించారు.'వైసీపీ నేతలకు పార్లమెంట్‌లో ప్లకార్డు ప్రదర్శించే దమ్ముందా.? స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని అమిత్ షాకు చెప్పాను. స్టీల్ ప్లాంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర పెద్దలకు చెప్పా. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని సూచించా. ప్రజల కోసం పోరాటం చేసేవారినే ఎన్నుకోవాలి. కేసులు ఉన్నవారికి ప్రశ్నించడానికి ధైర్యం ఎలా వస్తుంది.? నిస్వార్థంగా ప్రజల కోసం నిలబడేవారికే ధైర్యం ఉంటుంది. ఏపీ ఎంపీలంటే ఢిల్లీ పెద్దలకు చాలా చులకన.. దోపిడీ చేసి ఎంపీలు అయ్యారని కేంద్ర పెద్దలకు తెలుసు. ఒడిశా, తమిళనాడు ఎంపీలను చూసి వైసీపీ ఎంపీలు నేర్చుకోండి. రాష్ట్రానికి పరిశ్రమలు ఎందుకు తేలేకపోతున్నారు?' అని పవన్ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఆలోచించి ఓటేయండి డబ్బు తీసుకుని ఓటు వేస్తే నేనేమీ చేయలేను. విభజన వేళ స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించాలని ఒక్క ఎంపీ అడగలేదు. ప్రజల మద్దతు లేకపోతే నేనేం చేయలేను. రౌడీ ఎంపీ ఏం చేస్తారు.? క్రైస్తవ సంస్థల భూమి దోచుకుంటారు? గంగవరం పోర్టు వద్ద పోలీస్ కాల్పుల్లో మత్స్యకారుడు చనిపోయాడు. గంగవరం పోర్టు నిర్వాసితులకు ఇంకా న్యాయం చేయలేదు. ఏ పదవి లేని నేనే ప్రధాని, హెూంమంత్రి వద్దకు వెళ్తున్నా. స్వార్థం లేకుండా ఉంటే ప్రధాని ప్రధాని, హెూంమంత్రి అన్నీ వింటారు. జగన్‌ను మరో ఆరు నెలలు ప్రజలు భరించాలి' అని పవన్ అన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలది ఫెవికాల్ బంధం

రేవంత్ ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో మోడీ వుండాలన్నదే వాళ్ల లక్ష్యమని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. దళితులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన భూములను కేసీఆర్ ప్రభుత్వం లాక్కొంటోందని ఆయన ఆరోపించారు. కోకాపేట లాంటి ప్రాంతంలో ఇలాంటి భూములను ఎకరం 100 కోట్ల చొప్పున అమ్ముకుంటున్నారని రేవంత్ దుయ్యబట్టారు. అసైన్డ్ భూములను లాక్కొని గిరిజనులు, దళితులను కేసీఆర్ ప్రభుత్వం ఆత్మహత్యల వైపు ప్రేరేపిస్తోందని పీసీసీ చీఫ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అసైన్డ్ భూములకు భూ యాజమాన్యపు హక్కులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని తెలుసుకున్నాక చంద్రశేఖర్ అక్కడ వుండలేకపోయారని ఆయన పేర్కొన్నారు.

## తిరుమలలో చిరుత కలకలం

జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా 7వ మైలు నుంచి నరసింహస్వామి ఆలయం వరకు గుంపులుగానే భక్తులను అనుమతిస్తున్నారు. 100 మందికి కలిపి ఒక గుంపుగా పంపిస్తుండగా వారికి పైలట్‌గా ఒకరిని నియమిస్తున్నారు. అటు చిరుతల సంచారం నేపథ్యంలో టీటీడీ అలర్ట్ అయింది. నేడు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైలెవల్ మీటింగ్ జరగనుంది. కాలినడక మార్గాలు,ఘాట్‌లలో యాత్రికుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనుందని తెలుస్తోంది. ఇప్పటికే రెండు ఘాట్ రోడ్లలో ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను అనుమతించనుంది. ఆ తర్వాత బైక్‌లను కొండపైకి అనుమతించరు. ఇక 15 ఏళ్లలోపు పిల్లలను మధ్యాహ్నం 2 గంటల తర్వాత అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో అనుమతించరు.చిరుత దాడిలో మృతి చెందిన లక్షిత అంత్యక్రియలు ఇవాళ నిర్వహించారు. నెల్లూరు జిల్లాలోని పోతిరెడ్డిపాలెంలో కుటుంబసభ్యులు అంత్యక్రియలు జరిపారు. మృతదేహం వద్ద లక్షిత కుటుంబసభ్యులు రోదించగా గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. అయితే ఘటన జరిగిన ప్రాంతాన్ని ఇప్పటికే టీటీడీ ఛైర్మన్ భూమన పరిశీలించారు. భక్తుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, లక్షిత సంఘటన బాధాకరమని ఆవేదన చెందారు. ఇలాంటి సంఘటనలను సాంకేతికంగా కూడా ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తామని పేర్కొన్నారు.

## నిర్లక్ష్యమా.? చికిత్స లోపమా.?

భివాండి, ఉల్హాస్‌నగర్, గొవాండిలకు చెందిన ఒక్కొక్కరు ఉండగా.. మరో ఇద్దరు ఎక్కడివారు అనేది తెలియాల్సి ఉంది.మృతుల్లో 12 మంది 50 ఏళ్లు దాటినవారే ఉన్నారని ఆస్పత్రి డీన్ తెలిపారు. కిడ్నీ స్టోన్స్, క్రానిక్ పరాలిసిస్, అల్సర్లు, న్యూమోనియా వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారేనని చెప్పారు. రోగులకు అందించిన చికిత్సపై దర్యాప్తు చేస్తున్నాం.. మరణించిన వారి బంధువుల స్టేట్‌మెంట్‌లు నమోదు చేస్తాం కొంతమంది బంధువులు నిర్లక్ష్యానికి పాల్పడినట్లు ఆరోపణలు చేయడం చాలా తీవ్రమైన విషయం దీనిని దర్యాప్తు కమిటీ పరిశీలిస్తుంది' అని అధికారులు తెలిపారు.'మొత్తం 500 మంది కోవిడ్ సిబ్బందిని ఈ ఆసుపత్రికి మార్చారు.. అదనపు నర్సింగ్ సిబ్బందిని నియమించారు. మేము 24 గంటల పోస్ట్‌మార్టం సౌకర్యాన్ని కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని ఆయన విలేకరులతో అన్నారు. 500 మంది రోగులుండే ఆసుపత్రిలో ఒకే రోజు 16 మంది మరణించడం ఆందోళన కలిగిస్తోందని మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత గిరీష్ మహాజన్ అన్నారు. అయితే, ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆసుపత్రి నిర్వహణ సరిగా లేదని స్థానిక ఎమ్మెల్యే, ఎన్సీపీ నేత జితేంద్ర అవధ్ తెలిపారు. ఈ మరణాలు దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తమ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని మరో మంత్రి అదితి తత్కారే వ్యాఖ్యానించారు. అయితే, 500 మంది సామర్థ్యం కలిగిన ఆస్పత్రిలో 650 మందికిపైగా రోగులు ఉన్నారని థానే మాజీ మేయర్, సీఎం ఏక్‌నాథ్ షిండే అధికార ప్రతినిధి నరేశ్ మహస్కేనా అన్నారు.

## క్షణం నిలబడితే నరకం

నిలబడలేకపోతున్నారని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. ఒక నిమిషం నిలబడితే కాళ్లు ఎర్రబడి కాలక్రమేణా నీలం రంగులోకి మారిపోయి, సిరలు ఉబ్బిపోతున్నట్టు ఈ మేరకు లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం పేర్కొంది.దీర్ఘకాలిక కోవిడ్‌తో బాధపడుతున్న 33 ఏళ్ల వ్యక్తి కాళ్ల సిరల్లో రక్తం చేరికను సూచించే అక్రోసైనోసిస్‌కు గురైన విషయాన్ని ఈ అధ్యయనం వివరించింది. నిలబడిన ఒక నిమిషం తర్వాత అతడి కాళ్లు ఎర్రబడటం ప్రారంభించాయి. కాలక్రమేణా నీలం రంగులోకి మారాయి.. సిరలు మరింత ఉబ్బిపోయాయి అని యూకేకు చెందిన లీడ్స్ విశ్వవిద్యాలయం అధ్యయనం తెలిపింది. 10 నిమిషాల నిలబడిన తర్వాత రంగు మరింత స్పష్టంగా కనిపించిందని, రోగి కాళ్లలో విపరీతమైన దురదను అనుభవించినట్టు బాధితుడు తెలిపాడు.అయితే, తిరిగి అతడు కూర్చున్న కాసేపటికే రెండు నిమిసాల్లో సాధారణ పరిస్థితికి చర్మం వచ్చేసింది. కోవిడ్–19 సోకినప్పటి నుంచి తనకు ఇలా జరుగుతోందని రోగి చెప్పినట్టు పరిశోధకులు తెలిపారు. 'కోవిడ్–19 ఇన్‌ఫెక్షన్‌కు గురికాక ముందు బాధితుడిలో అక్రోసైనోసిస్ లక్షణాల్లేవని, ఇది అరుదైన కేసు'అని లీడ్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ అసోసియేట్ క్లినికల్ ప్రొఫెసర్, అధ్యయనకర్త డాక్టర్ మనోజ్ శివన్ అన్నారు. రోగికి పోస్చురల్ ఆర్థోస్టాటిక్ టాచీకార్డియా సిండ్రోమ్ (పాట్స్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీని కారణంగా నిలబడి ఉన్నప్పుడు హృదయ స్పందన రేటు అసాధారణంగా పెరుగుతుంది. దీర్ఘకాలిక కోవిడ్ శరీరంలోని హృదయ స్పందన రేటు, రక్తపోటు, శ్వాసక్రియ, జీర్ణక్రియ, లైంగిక ప్రేరేపణ వంటి అసంకల్పిత ప్రక్రియలను నియంత్రించే స్వయంచాలిత నాడీ వ్యవస్థతో సహా శరీరంలోని బహుళ వ్యవస్థలను ప్రభావితం చేస్తుందని తేలింది.స్వయంచాలిత నాడీ వ్యవస్థ (డైసౌటోనోమియా) పనిచేయకపోవడమే పోస్ట్–వైరల్ సిండ్రోమ్‌ల సాధారణ లక్షణమమైన అక్రోసైనోసిస్‌ను గతంలో పిల్లల్లో గమనించారు. 'దీని బారినపడ్డ రోగులకు దీర్ఘకాలిక కోవిడ్, డైసౌటోనోమియా లక్షణం అని తెలియకపోవచ్చు.. వారికి ఎదురైన అనుభవం గురించి ఆందోళన చెందుతారు. అదేవిధంగా, అక్రోసైనోసిస్, దీర్ఘకాలిక కోవిడ్ మధ్య ఉన్న సంబంధం గురించి వైద్యులకు తెలియకపోవచ్చు' అని శివన్ చెప్పారు. ఇంతకు ముందు శివన్ బృందం చేసిన పరిశోధనలో దీర్ఘకాలిక కోవిడ్ ఉన్నవారిలో డైసౌటోనోమియా, పాట్స్ రెండూ తరచుగా అభివృద్ధి చెందుతాయని తేలింది.క్రానిక్ ఫ్యాటీగ్ సింద్రోమ్ లేదా ఎంఈగా పిలిచే ఫైబ్రోమైయాల్జియా, మైయాల్జిక్ ఎన్‌సెఫలోమైలిటిస్ వంటి అనేక ఇతర దీర్ఘకాలిక పరిస్థితులలో కూడా డైసౌటోనోమియా కనిపిస్తుంది. ఈ రెండూ కండరాలను ప్రభావితం చేసి, నొప్పిని కలిగిస్తాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్న వ్యక్తులలో ఈ లక్షణం గురించి మరింత అవగాహన అవసరమని ఈ కేసు నొక్కిచెప్పిందని పరిశోధకులు తెలిపారు.దీర్ఘకాల కోవిడ్‌లో డైసౌటోనోమియా గురించి మరింత అవగాహన ఉందని మేము నిర్ధారించుకోవాలి తద్వారా రోగులకు తగిన విధంగా చికిత్స అందజేయడానికి వైద్యులకు అవసరమైన సాధనాలు ఉన్నాయి' అని శివన్ అన్నారు. దీర్ఘకాలిక కోవిడ్ లక్షణ్లోల అలసట, డిప్రెషన్, ఆందోళన వంటి లక్షణాలు ఉన్నాయ. ఇది రోగుల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించే సామర్థ్యాన్ని, వారి జీవన నాణ్యతను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో కేన్సర్ ముదిరిన రోగుల కంటే అధ్వాన్నంగా ఉన్నట్లు తేలింది.

## గ్రూప్-2 ఎగ్జామ్స్ రీషెడ్యూల్

అంతా సవ్యంగా సాగితే నవంబర్ మొదటి వారంలోనే నోటిఫికేషన్ విడుదల కావటం ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావటం ఆపై ప్రచారాలు, పోలింగ్ఇ లా రాష్ట్రమంతా ఎన్నికల జాతర సాగనుంది.అయితే అభ్యర్థుల డిమాండ్‌తో ఈనెల 29, 30వ తేదీల్లో జరగాల్సిన పరీక్షలను నవంబర్ తొలివారంలో 2, 3 తేదీల్లో నిర్వహించేందుకు నిర్ణయించింది టీఎస్పీఎస్సీ. అయితే ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే అధికారులు ఈ తేదీల్లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కొంచెం ఆలస్యం చేసినా పరీక్ష నిర్వాహణ కష్టమయ్యే అవకాశం ఉంది. ఇంకా గట్టిగా మాట్లాడితే.. కొత్త ప్రభుత్వంలోనే నిర్వహించాల్సి రావచ్చు కూడా. ఎందుకంటే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే పోలీసు బలగాలు, సిబ్బంది అంతా ఆ హడావిడిలోనే ఉంటారు. దీంతో పరీక్ష నిర్వాహణ కష్టమవుతుంది. ఇవన్నింటినీ దృష్టిలో పెట్టుకునే ఈ తేదీలను ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది.

## అమరావతిలో బాత్రూంలపైనా డ్రోన్లు ఎగరేశారు

అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు పరిశ్రమలు తెచ్చామని వెల్లడించారు. గోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు తెచ్చామని తెలిపారు. విశాఖ జిల్లాలకు అదానీ, ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ సంస్థలను తీసుకువచ్చామని వివరించారు. "గత ఎన్నికలకు ముందు జగన్ అమరావతికి జై కొట్టారు. జగన్ మాటలకు ఆనాడు అందరూ మోసపోయారు. అమరావతి రైతులు చేస్తున్న పోరాటం ఐదు కోట్ల మంది ఆంధ్రులకు సంబంధించినది. 1000 మంది అమరావతి రైతులపై కేసులు పెట్టారు. అమరావతి ఉద్యమం వల్లే నేను తొలిసారి పోలీస్ స్టేషన్ కు వెళ్లాను. అమరావతి రైతులు మరో 9 నెలలు ఓపిక పట్టాలి. వేధించినవారికి మా ప్రభుత్వం వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం. అమరావతి కోసం పోరులో రైతులను పోలీసులు లాఠీలతో కొట్టారు, బూటుకాళ్లతో తన్నారు. పొలాల్లో పనిచేసే కూలీలను పలుచోట్లకు తీసుకెళ్లి ఇబ్బందులు పెట్టారు. జై అమరావతి అంటే చాలు కొట్టేవారు, కేసులు పెట్టేవారు. అమరావతిలో బాత్రూంలపైనా డ్రోన్లు ఎగరేశారు. అమరావతి రైతులపై 224 కేసులు పెట్టారు. ప్రజల పక్షాన మాట్లాడిన ఉండవల్లి శ్రీదేవి గారిని కూడా ఇబ్బందులకు గురిచేశారు. ఎంపీలుగా గెలిచిన వారే మహిళలను అవమానించే పరిస్థితి వచ్చింది" అంటూ లోకేశ్ ప్రసంగించారు.అంతకుముందు ఈ ముఖాముఖి సమావేశంలో ఉండవల్లి శ్రీదేవి తీవ్ర భావోద్వేగాలకు గురయ్యారు. ఓ దశలో లోకేశ్ సమక్షంలో కన్నీటి పర్యంతమయ్యారు. తన ప్రసంగంలో ఉండవల్లి శ్రీదేవి ఏమన్నారంటే అమరావతి రైతులు ధైర్యంగా ఉండాలని, అమరావతి అంటే చంద్రబాబు, అమరావతి అంటే లోకేశ్ అని, వారిద్దరూ అమరావతి రైతుల వెన్నంటే ఉంటారని, ఎట్టి పరిస్థితుల్లోనూ అమరావతి రైతులను వదిలివేయరని స్పష్టం చేశారు. ఉండవల్లి శ్రీదేవి ఎలా తిరుగుతుందో చూస్తామని కొందరు అన్నారని, కానీ నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం ద్వారా లోకేశ్ కొండంత భరోసా ఇచ్చారని, నేను ఎలా తిరగ్గలనో ఇప్పుడు వారికి అర్థమై ఉంటుందని అన్నారు. పార్టీ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, కానీ తనను రోడ్డున పడేశారని ఉండవల్లి శ్రీదేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలతో ఫోన్లు చేయించి, రకరకాలుగా చిత్రవధ చేశారని కంటతడి పెట్టుకున్నారు. కానీ, నేను ఎప్పుడూ చూడని లోకేశ్ గారు శ్రీదేవి గారికి మేం మద్దతిస్తాం అని చెప్పారు, అందుకు ఆయనకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని వెల్లడించారు.

## గద్దర్ కుటుంబానికి పరామర్శ

ప్రజల కోసం పోరాడారని, అలాంటి వ్యక్తికి కేసీఆర్ ఒక్కసారి కూడా అపాయింట్ మెంట్ ఇవ్వకుండా అవమానించారని చెప్పారు. ప్రజల కోసం గద్దర్ తన జీవితాన్ని త్యాగం చేశారని.. ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహాన్ని పెట్టాలని, గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో ముద్రించాలి అని షర్మిల డిమాండ్ చేశారు. గద్దర్ సొంత ఊరు తూప్రాన్ లో స్మారక భవనం నిర్మించాలన్నారు. గద్దర్ ను కేసీఆర్ కంటతడి పెట్టించారని, ప్రగతి భవన్ దగ్గర రోజంతా ఎదురు చూసినా లోపలకు పిలవలేదు అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలు చెప్పుకునేందుకు వెళ్తే ఇంత అవమానమా అని బాధపడ్డారు. ఇందుకేనా తెలంగాణ తెచ్చుకున్నది అని గద్దర్ కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పారు. గద్దరన్న ఉన్న రోజుల్లో పట్టించుకున్న పాపాన పోలేదు కానీ, చనిపోయాక డ్రామాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజా గాయకుడు ఉన్నప్పుడు అవమానించిన కేసీఆర్ ఇప్పుడు కపట ప్రేమను వ్యక్తం చేస్తున్నారని, లేని పోని సానుభూతి వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. గద్దర్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గద్దర్ ఒక లెజెండ్ అని, గద్దర్ కి మరణం లేదని.. కోట్ల మంది ప్రజల గుండెల్లో ఇంకా బతికే ఉన్నాడన్నారు వైఎస్ షర్మిల. వైఎస్సార్ అంటే గద్దర్ కి చాలా ప్రేమ. నాతో చాలా సార్లు వైఎస్సార్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశాడని చెప్పారు. గద్దర్ కి వైఎస్సార్ గన్ మెన్ లను ఏర్పాటు చేశారు. గద్దర్ గుండెల్లో వైఎస్సార్ ఉన్నాడు. మన గుండెల్లో గద్దర్ ఉన్నాడని, తనను చాలా అభిమానించారు అని గద్దర్ గురించి ప్రస్తావించారు.

### హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్



**మంథని( ప్రశ్న న్యూస్ )** హర్ ఘర్ కా కార్యక్రమాన్నిమున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ తో పాటు కౌన్సిల్ సభ్యుల సమక్షంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్ సతీష్ ఆదివారం నిర్వహించారు. వారితో పాటు వార్డు కౌన్సిలర్స్ గుండా విజయ లక్ష్మి – పాపారావు, కొట్టే పద్మ – రమేష్, వికే రవి, మెప్మా ఆర్పిస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### జన్మదిన వేడుకలో పాల్గొన్న సునీల్ రెడ్డి



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మండలం అడవి సోమన పల్లి గ్రామంలో కనుకుంట్ల స్వాతి సతీష్ ల కుమారుడు అచిత్ మొదటి జన్మదిన వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కోరబోయిన మల్లిక్, కనుకుంట్ల సుధాకర్, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** హర్ ఘర్ తిరంగా అభియాన్ లో బాగంగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ వారి స్వగృహంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాకేష్‌గౌడ్, శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

**నర్సుపై డాక్టర్, ఆసుపత్రి సిబ్బంది సామూహిక లైంగిక దాడి, హత్య**

## .. అంబులెన్స్‌లో మృతదేహం

పాట్నా: డాక్టర్, ఆసుపత్రి సిబ్బంది కలిసి ఒక నర్సుపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు . అనంతరం ఆమెను హత్య చేశారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఉంచి పారిపోయారు. పోలీసులు వారి కోసం వెతుకుతున్నారు. బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లాలో ఈ దారుణ సంఘటన జరిగింది. 30 ఏండ్ల మహిళ భర్త మరణించాడు. దీంతో నాలుగేండ్ల చిన్నారితో కలిసి తల్లి ఇంట్లో ఆమె ఉంటున్నది. మోతీహారిలోని జానకీ సేవా సదన్ నర్సింగ్ హెూమ్‌ను డాక్టర్ జైప్రకాష్ దాస్, మంతోష్ కుమార్ నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ ఆ మహిళ తల్లిని కలిశారు. ఆమె కుమార్తెకు తమ క్లీనిక్‌లో నర్సుగా పని ఇప్పిస్తామని ఒప్పించారు. కాగా, ఈ నెల 8న క్లీనిక్‌కు వెళ్లిన ఆ మహిళ ఇంటికి తిరిగి రాలేదు. డాక్టర్ జైప్రకాష్ దాస్, కాంపౌండర్లు కలిసి ఆ నర్సుపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెను హత్య చేశారు. డాక్టర్ జైప్రకాష్ దాస్ మహిళ తల్లికి ఫోన్ చేశాడు. ఆమె కుమార్తె పరిస్థితి సీరియస్‌గా ఉందని, ముజఫర్‌పూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని చెప్పాడు. మహిళ తల్లి ఆ ఆసుపత్రికి వెళ్లగా కుమార్తె ఎక్కడా కనిపించలేదు. దీంతో ఆమె కోసం అంతా వెతికింది. చివరకు ఒక అంబులెన్స్‌లో కుమార్తె మృతదేహం కనిపించింది. మరోవైపు మృతురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. నర్సుపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన డాక్టర్, ఆసుపత్రి సిబ్బంది కోసం వెతుకుతున్నట్లు చెప్పారు. ఒక కాంపౌండర్‌ను అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. కాగా, నర్సుగా ఆసుపత్రికి వెళ్లిన తొలి రోజు నుంచే తన కుమార్తెను వారు వేధించారని మహిళ తల్లి ఆరోపించినట్టు పోలీసులు తెలిపారు. దీంతో అక్కడికి వెళ్లనని ఆమె చెప్పిందని, అయితే మరోసారి అలా జరుగదని డాక్టర్ జైప్రకాష్ దాస్ హామీ ఇవ్వగా నర్సుగా అక్కడ పని చేస్తున్నట్టు ఆమె తల్లి చెప్పిందన్నారు.

## కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. అలీపూర్ ప్రాంతంలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జర్గగా, ఘటనా ప్రదేశానికి చేరుకున్న 12 అగ్నిమాపక యంత్రాలు మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ వీడియోలో కెమికల్ ఫ్యాక్టరీ నుంచి పొగలు రావడం కనిపిస్తోంది. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం వివరాలు వెల్లడికాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం వివరాలు, అగ్నిప్రమాదం ఎందుకు సంభవించిందనే వివరాలు వెలుగుచూడాల్సి ఉంది.

## గున్నం సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** గున్నం సేవా ట్రస్ట్ స్థాపించినప్పటి నుంచి పేదలకు అభాగ్యులకు ట్రస్టు ద్వారా ఉచిత సేవలు, అభినందనీయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఓజిలి మండలంలోని బట్ల కనుపూర్ లో ఆదివారం సేవా ట్రస్ట్ అధినేత గున్నంరెడ్డిచెంచు దయాకర్ రెడ్డి ఏడవ వర్ధంతి నీ పురస్కరించుకుని పేదలకు, అభాగ్యులకు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి సులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి బాటలో తనయుడు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. తండ్రి ఆశయాలను ఆకాంక్షలను తన జీవితకాలం నిర్వహిస్తూనే ఉంటామని ఉంటామని చెప్పడం సంతోషదాయకమని వారు కొనియాడారు. ప్రతి ఒక్కరూ సంపాదన లో ఒక రూపాయి అయినా సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసినప్పుడే ప్రజల మధ్యలో శాశ్వతంగా గుర్తుండిపోతారని వారు అన్నారు. జీవితంలో సేవ సామాజిక కార్యక్రమాలు చేసి పేదలకు తమ వంతు సహకారం అందించినప్పుడే సేవకు పరమార్థం కలుగుతుందని గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, ఓజిలి ఎస్ఐ డి. ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు జి. వెంకట్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, పాదర్తి హరినాథ్ రెడ్డి, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి , కురుగొండ సొసైటీ అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి, కుందాం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి, గోపాల్ రెడ్డి, జరుగుమల్లి బాబు రెడ్డి,ఫణిందర్ రెడ్డి, పిండుకూరు మధు రెడ్డి, యనమల గురవయ్య, యకసిరి గోపాలయ్య,తెలుగుదేశం పార్టీ ఓజిలి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరుశ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, షేక్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బిఆర్ఎస్ సీటు బండారి లక్ష్మారెడ్డి కే కేటాయించాలి

**– బి ఎల్ ఆర్ వీరాభిమాని శ్రీశైలం యాదవ్**

**– మల్లాపూర్ నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర**



**కాప్రా (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ బిఆర్ఎస్ సీటు బండారి లక్ష్మారెడ్డి కే కేటాయించాలి అని బి ఎల్ ఆర్ వీరాభిమాని శ్రీశైలం యాదవ్ కోరారు.బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి కి టికెట్ ఇస్తే ఇవ్వాలని శనివారం మల్లాపూర్ నుండి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేసే ప్రజా బంధువు బండారి లక్ష్మారెడ్డి కి ఉప్పల్ బిఆర్ఎస్ టికెట్ ఇస్తే విజయం ఖాయమని అని అన్ని సర్వేలలో మా ప్రియతమ నాయకుడికే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు.మరోసారి ఉప్పల్ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేసేందుకు లక్ష్మన్న సైన్యం సిద్ధంగా ఉంది అని తెలియజేశారు.ఈపాదయాత్రలో సంతు యాదవ్, అజిత్, రామ్ రెడ్డి, ముత్యంరాజ్, తనజి రావు, శ్రీను, బోదాస్ సురేష్, దీపక్, సోను, సందీప్ ,రఘు ,మల్లేష్ రాజశేఖర్, వినోద్, నవీన్ ,సాయి, సాయి దీపక్ ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప-2 ఆల్ టైమ్ రికార్డు

## తొలి ఇండియన్ సినిమా పోస్టర్‌గా ఘనత..!



ఇంకా రిలీజ్ డేటు కూడా ఖరారు కానీ పుష్ప-2 పై ప్రేక్షకుల్లో మాములు అంచనాల్లేవు. ఎప్పుడొచ్చిన బంపర్ హిట్టవడం ఖాయం అని అప్పుడే బాక్సాఫీస్ లెక్కలు కూడా వేసేస్తున్నారు. బన్నీ ఈ సారి వెయ్యి కోట్లు కొల్లగొట్టడం పక్కా అని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. దానికి తగ్గట్టే సుక్కు సైతం సినిమాను వేరే లెవల్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ వీడియో టాలీవుడ్‌తో సహా అన్ని వుడ్‌లలోనూ సంచలనాలు సృష్టించింది. జస్ట్ గ్లింప్సే ఆ రేంజ్‌లో ఉంటే సినిమా ఇంకా ఏ లెవల్లో ఉండబోతుందో అని తెగ ఆసక్తితో ఉన్నారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా ఓ అరుదైన రికార్డు క్రియేట్ చేసింది.

బన్నీ బర్త్‌డే సందర్భంగా రిలీజైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు అప్పుడొచ్చిన రెస్పాన్స్ అంతా ఇంతా కాదు. అమ్మవారి అవతారంలో అల్లు అర్జున్‌ను చూసి చొక్కాలు చింపుకున్న అభిమానులు ఎందరో. కేవలం ఫ్యాన్స్ అనే కాదు సగటు సినీ అభిమాని సైతం అల్లు అర్జున్ లుక్‌కు ఫిదా అయిపోయారు. అంత పెద్ద స్టార్ అయ్యిండి అలాంటి ఫోటోను ఫస్ట్‌లుక్‌గా రిలీజ్ చేయించాడంటే బన్నీ గట్స్‌కు ఖచ్చితంగా మెచ్చుకోవాల్సిందే. ఇప్పుడా గట్సే సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏడు మిలియన్‌ల లైక్‌లు సాధించిన తొలి ఇండియన్ సినిమా పోస్టర్‌గా పుష్ప-2 ఆల్ టైమ్ నేషన్ వైడ్ రికార్డును నెలకొల్పింది.

ఈ విషయం తెలిసి బన్నీ ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. ఇలా రిలీజ్‌కు ముందే ఇండియా రికార్డులు కొల్లగొడితే.. రిలీజ్ తర్వాత వరల్డ్ రికార్డులు కొల్లగొడుతుందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. రీసెంట్‌గా రిలీజైన ఫాహద్ లుక్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బన్నీకు జోడీగా రష్మిక నటిస్తుంది. మైత్రీ మూవీ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా తొలిపార్ట్ తిరుగులేని విజయం సాధించింది. ఎలాంటి అంచనాల్లేకుండా హిందీలో విడుదలై అక్కడ కూడా కలెక్షన్ల సునామీ సృష్టించింది.

హిందీ బెల్ట్‌పై వంద కోట్ల బొమ్మతో బన్నీ తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. ఎలాంటి అంచనాల్లేకుండా హిందీలో విడుదలై అక్కడ కూడా కలెక్షన్ల సునామీ సృష్టించింది. హిందీ బెల్ట్‌పై వంద కోట్ల బొమ్మతో బన్నీ తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం పుష్ప-2 కోసం యావత్ దేశం ఎంత ఆసక్తితో ఎదురు చూస్తుంది.

# లక్కీ డిసెంబర్



ప్రతి సంవత్సరంలో డిసెంబర్ నెల ఎంతో ఇష్టమైనది. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఆ నెల నాకు సెంటిమెంట్‌గా.. లక్కీ మంత్‌గా భావిస్తాను. నా మొదటి సినిమా 'కిరిక్ పార్టీ' డిసెంబర్‌లో విడుదలై సూపర్ హిట్ సాధించింది. నేను నటించిన నాలుగు చిత్రాలు అదే నెలలో విడుదలై సక్సెస్ అయ్యాయి. నాకు ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చిన 'పుష్ప' కూడా డిసెంబరులోనే విడుదలైంది. ఇక త్వరలోనే నేను నటిస్తున్న 'యానిమల్' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం నా కెరీర్‌లో ఎంతో స్పెషల్‌గా భావిస్తాను. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి. ఎంతో కష్టతరమైన పాత్ర. ఇప్పటి వరకు నా కెరీర్‌లో ఇలాంటి పాత్ర చేయలేదు' అని చెప్పుకొచ్చారు రష్మిక. ప్రస్తుతం రష్మిక మూడు సినిమాల్లో నటిస్తోంది. సందీప్ వంగా దర్శకత్వంలో 'యానిమల్', సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప-2',వీటితో పాటు 'రెయిన్‌బో' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేస్తున్నారు.

## బెదురులంక 2012 ప్రమోషన్స్.. కార్తికేయ, నేహాశెట్టి సందడి

ఆర్‌ఎక్స్ 100 ఫేం కార్తికేయ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ బెదురులంక 2012 . క్లాక్స్ డైరెక్ట్ చేస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్, గ్లింప్స్ వీడియో, టీజర్ క్యూరియాసిటీ రేకెత్తిస్తూ .. సినిమాపై అమాంతం అంచనాలు పెంచుతున్నాయి.బెదురులంక 2012 చిత్రాన్ని ఆగస్టు 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో కార్తికేయ టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా బెదురులంక 2012 టీం తాడేపల్లి గూడెం, నరసాపూర్, తణుకు, భీమవరంలో సందడి చేసింది. మూవీ లవర్స్, స్టూడెంట్స్‌తో బైక్ ర్యాలీ నిర్వహించారు. హీరోహీరోయిన్లు వారితో ఆడుతూ.. పాడుతూ సందడి చేశారు. ఈ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది.ఈ చిత్రం నుంచి విడుదల చేసిన వెన్నెల్లో ఆడపిల్ల పాట మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్ నేపథ్యంలో సాగే ఈ మూవీలో అజయ్ ఘోష్, సత్య, రాజ్ కుమార్ కసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటో రాంప్రసాద్, గోపరాజు రమణ, ఎల్బీ శ్రీరామ్, సురభి ప్రభావతి, కట్టయ్య, దివ్య నార్ని కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఇది కదా కంబ్యాక్ అంటే..

## బాక్సాఫీస్ దగ్గర రజనీ సంచలనం..!



పుష్కర కాలం తర్వాత జైలర్‌తో హిట్టు కొట్టాడు రజనీకాంత్. రోబో తర్వాత ఇప్పటివరకు రజనీకి ఆ స్థాయి హిట్టు పడలేదు. మధ్యలో బాగా హైప్‌తో రిలీజైన 'కబాలి', '2.0', 'పేట' సినిమాలు బాగానే ఆడినా రజనీ స్థాయిలో బంపర్ హిట్టు కొట్టలేకపోయాయి. ఇక గతేడాది వచ్చిన పెద్దన్న రజనీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచింది. దాంతో రజనీ పనై పోయింది. సినిమాలకు ఇంకా సెలవు తీసుకుని టైమ్ వచ్చింది అని బోలెడు విమర్శలు వచ్చాయి. కట్ చేస్తే జైలర్‌తో విమర్శకుల నోటితోనే ప్రశంసలు అందుకున్నాడు. గాయపడిన సింహం నుంచి వచ్చే శ్వాస గర్జన కన్నా భయంకరంగా ఉంటుంది అనే రేంజ్‌లో సూపర్ స్టార్ జైలర్‌తో బౌన్స్ బ్యాక్ అయ్యాడు. ఒక్క తమిళంలోనే కాదు తనకు సాలిడ్ మార్కెట్ ఉన్న తెలుగులోనూ మాస్ కంబ్యాక్ ఇచ్చాడు.

తొలిరోజే దాదాపు రూ.90 కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టి బాక్సాఫీస్ దగ్గర సూపర్ స్టార్ పవరేంటో మరోసారి నిరూపించాడు. ఇక మూడు రోజుల్లోనే ఈ సినిమా రెండొందల కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టి సంచలనం సృష్టించింది. కేవలం మూడు రోజుల్లోనే రెండొందల కోట్ల మార్క్ టచ్ చేసిన తొలి తమిళ సినిమాగా జైలర్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. తెలుగులోనూ ఈ సినిమాకు కలెక్షన్ ప్రవాహం కొనసాగుతుంది. రూ.12 కోట్ల బిజినెస్ జరుపుకున్న ఈ సినిమా తెలుగులో మూడు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకుంది. ఇదే జోరు కొనసాగితే డిస్ట్రిబ్యూటర్‌లకు కళ్లు చెదిరే లాభాలు ఖాయం. రూ.100 కోట్లకు పైగా షేర్ కలెక్షన్‌లు రాబట్టిన ఈ సినిమా మరో పాతిక కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు సాధిస్తే వరల్డ్ వైడ్‌గా బ్రేక్ ఈవెన్ కంప్లీట్ అవుతుంది.

## సూర్య టీం స్వీట్ న్యూస్.. సూర్య 43, కొత్త సినిమాల అప్‌డేట్స్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజీ ఎలా ఉంటుందో మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ టాలెటెంట్ యాక్టర్ ప్రస్తుతం పీరియాడిక్ మూవీ కంగువ తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. సూర్య 42 గా వస్తున్న ఈ చిత్రానికి శివ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే సూర్య మరోవైపు ఆకాశం నీ హద్దురా (సూరారై పోట్రు) ఫేం సుధాకొంగర డైరెక్షన్‌లో సూర్య 43 కూడా ప్రకటించాడని తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్‌తోపాటు సూర్య అప్‌కమింగ్ సినిమాలకు సంబంధించిన మరిన్ని ఇంట్రెస్టింగ్ వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. లేటెస్ట్ టాక్ ప్రకారం సూర్య 43 షూటింగ్ అక్టోబర్‌లో షురూ కానుంది. ఇక వెట్రిమారన్ విడుతలై పార్ట్ 2 పూర్తి చేసిన తర్వాత వాడివాసల్ షూటింగ్ కూడా మొదలు కానుంది. లోకేశ్ కనగరాజ్ వినిపించిన రోలెక్స్ ( క్యారెక్టర్‌తో సాగే కథ సూర్యను ఇంప్రెస్ చేసిందట. రోలెక్స్ తర్వాత టైటిల్‌తో రాబోతున్న మూవీ పనులు కూడా షురూ అవకాశాలున్నట్టు సమాచారం. సూర్య 43 గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో ఉండనుందని టాక్ నడుస్తుండగా.. దీనిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. కంగువలో బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే కంగువ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. కంగువ టైటిల్ గ్లింప్స్ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కంగువ ప్రపంచవ్యాప్తంగా 2డీ, 3డీ ఫార్మాట్‌లలో 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. సూర్య మరోవైపు అక్షయ్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సూరారై పోట్రు హిందీ రీమేక్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కంగువ విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది.

## పెళ్లికి ముందే ప్రెగ్నెంట్ అయ్యానన్నది

# అవాస్తవం : సమీరా రెడ్డి



నరసింహుడు సినిమాలో పాలకడ్ పాపగా వయ్యారాలు ఒలికించిన సమీరా రెడ్డి గుర్తిందిగా. జై చిరంజీవలో శైలజగా, అశోక్ సినిమాలో అంజలిగా అలరించిన ఈ బ్యూటీ ప్రస్తుతం సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టి కుటుంబానికి ఫుల్ టైమ్ కేటాయిస్తుంది. హిందీ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీ సౌత్‌లోని అన్ని లాంగ్వేజ్‌లతో పాటు బెంగాళిలోనూ నటించింది. చివరగా తెలుగులో రానా నటించిన కృష్ణవందే జగద్గురుమ్ సినిమాలో ఓ స్పెషల్ పాటలో నర్తించింది. ఇక ఇటీవలే ఈ బ్యూటీ నటించిన సూర్య సన్నాఫ్ కృష్ణన్ తెలుగులో రీ-రిలీజై మంచి వసూళు రాబట్టింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ చేసిన వ్యాఖ్యలు నెట్టింట తెగ వైరల్ అవుతుంది.నటి సమీరా రెడ్డి కెరీర్ మంచి స్టేజ్‌లో ఉన్నప్పుడే అక్షయ్ వర్దేను పెళ్లి చేసుకుంది. వీళ్లది ప్రేమ వివాహం. అయితే తాను పెళ్లికి ముందు ప్రెగ్నెంట్ అయిందంటూ అప్పట్లో తెగ వార్తలు వచ్చాయి. తాజాగా అందులో నిజం లేదని, పెళ్లి తర్వాతే బాబు పుట్టాడని చెప్పింది. అంతేకాకుండా అప్పుడు తను బాగా బరువు కూడా పెరిగానని, దాంతో చుట్టుపక్కల వాళ్లు తనకేమైంది కామెంట్ చేసేవాళ్లని తెలిపింది. ఇక వాళ్లకు బయపడి బయటకు వెళ్లడం కూడా మానేసినట్లు చెప్పుకొచ్చింది. సమీరాకు ఒక బాబు, పాప ఉన్నారు. నిత్యం సోషల్ మీడియాలో పలు ఫోటోలు, వీడియోలు పెడ్తూ అభిమానులకు టచ్‌లో ఉంటుంది.

# ప్రతి దశలో నాకు అండగా ఉంటారు.. దయా డైరెక్టర్ పవన్ సాదినేని



పవన్ సాదినేని దర్శకత్వంలో క్రైం డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన వెబ్ ప్రాజెక్ట్ దయా . టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ జేడీ చక్రవర్తి ప్రధాన పాత్రలో నటించాడు. చాలా కాలం తర్వాత ఈ సిరీస్‌తో డిజిటల్ ఎంట్రీ ఇచ్చి.. సక్సెస్ అందుకున్నాడు జేడీ చక్రవర్తి. ఆగస్టు 4 నుంచి డిస్నీహాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్‌సిరీస్‌కు మంచి స్పందన వస్తోంది.జేడీ అండ్ టీం ఇప్పటికే సక్సెస్ సెలబ్రేషన్స్‌తో ఫుల్ ఖుషీ మూడ్‌లో ఉంది. తాజాగా దయా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న పవన్ సాదినేని పాపులర్ నిర్మాత అల్లు అరవింద్ అండ్ జేడీతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. అల్లు అరవింద్‌కు థ్యాంక్స్ చెబుతూ ట్వీట్ చేశాడు. మా సూపర్ సక్సెస్‌కు సంబంధించి నిజమైన వేడుక ఇది. మీరు సక్సెస్ ఈవెంట్‌కు హాజరై నన్ను అభినందించడం జరిగింది. మీరు ఎల్లప్పుడూ నాతో ఉన్నారు.. ప్రతి దశలో నాకు అండగా ఉంటారు.. మీ ఉనికి, మీ మనోబలం మా విజయాన్ని ప్రతిధ్వనించేలా చేసింది అంటూ పవన్ సాదినేని చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. దయాలో రమ్య నంబీషన్, ఈషా రెబ్బా, కమల్ కామరాజు, విష్ణు ప్రియ కీలక పాత్రలు పోషించారు. ఈ వెబ్ సిరీస్‌ను SVF banner పై మహేంద్ర సోని తెరకెక్కించారు. విడుదలైన రోజు నుంచి మంచి స్పందన వస్తుండటంతో.. ఇటీవలే జేడీ చక్రవర్తి తన టీంతో కలిసి బెజవాడలో సందడి చేశాడు. బెజవాడ స్వేర్ మాల్‌లో మూవీ లవర్స్, అభిమానుల మధ్య దయా సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఇప్పటికే బెజవాడకు సంబంధించిన వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. జేడీ చక్రవర్తి దయాలో ఫ్రీజర్ వ్యాన్ డ్రైవర్‌గా నటించాడు. చేపలను ఒక ఊరి నుంచి మరో ఊరికి తీసుకెళ్లే ఫ్రీజర్ వ్యాన్ డ్రైవర్ ఓ అమ్మాయి డెడ్ బాడీ చూస్తాడు. ఆ విషయాన్ని పోలీసులకు చెప్పేంత ధైర్యం అతడికి ఉండదు. అతడు మరో బాడీని కూడా చూస్తాడు. ఈ ఘటనలతో డ్రైవర్ జీవితంలో ఒడిదుడుకులు ఏర్పడతాయనే నేపథ్యంలో తెరకెక్కిన ఈ వెబ్‌సిరీస్ సిరీస్ థ్రిల్లింగ్‌గా సాగుతూ మూవీ లవర్స్ కావాల్సిన ఎలిమెంట్స్‌ను అందిస్తోంది.

# ప్రభుత్వ స్థలాల కబ్జాలో

# కో ఆప్షన్ దే హవా

- ప్రభుత్వ స్థలాలు అమ్మి కోట్లకు పడగలెత్తుతున్న నాయకులు
- సంచులు, మూటలు, చెప్పులు లేకుండా వచ్చి ఈరోజు కోట్లకు అధిపతులు గా ఎదిగారు
- ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చేసిన కేడీలు
- రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు అక్రమ సొమ్ము కోట్లలో పంట
- నిద్ర అవస్థలో ప్రభుత్వం, కలెక్టర్ కార్యాలయం
- రాత్రి అక్రమ నిర్మాణం, ఉదయం ఇంటి నెంబర్, విద్యుత్ మీటర్ జారీ







**జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ భూములను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లు గడిస్తున్నారు భూమాఫియా కేటుగాళ్లు. ఈ కబ్జాలకు పూర్తిగా సహకరిస్తుంది రెవిన్యూ, మున్సిపల్ అధికారులే. లంచాలకు ఆశపడి ప్రభుత్వ స్థలాలను కనుమరుగు చేస్తున్నారు అధికారులు. కలెక్టర్లు మారిన పరిస్థితి మాత్రం ఏ మాత్రం మారడం లేదు పేరుకు తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి లంచాలు అందగానే మౌనం వహిస్తున్నారు మన ప్రభుత్వ అధికారులు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను అమ్ముకొని కబ్జా రాయుళ్లు వందల కోట్లు సంపాదించేశారు. ఈరోజు అదే డబ్బుతో ప్రజాప్రతినిధులుగా ఎదిగారు కొంతమంది. ఇంత జరుగుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాలని చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేకపోవడం గమనార్హం. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మల్కారం హుడా చెరువు సమీపంలో భారీగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు. ఈ తతంగమంతా స్థానిక కోఆప్షన్ సభ్యుడే నడిపిస్తున్నాడని దాదాపు ఇప్పటివరకు 50 నుండి 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాకు చేసి ప్లాట్లుగా మార్చి అమ్ముకొని సొమ్ము చేసుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి పాట్లుగా చూపించి అక్రమ నిర్మాణాలను నిర్మించి పేదలకు విక్రయిస్తూ అవినీతి సామ్రాజ్యానికి రాజుగా వ్యవహరిస్తున్నారు. జోరుగా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న రెవిన్యూ, మున్సిపల్ అధికారులు భారీగా లంచాలు తీసుకొని అటువైపు కన్నెత్తి చూడకుండా అతను ఇచ్చే మామూళ్లకు వత్తాసు పలుకుతున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి నిర్మించిన ఇంటికి పొద్దున్నే ఇంటి నెంబర్ జారీ చేస్తున్నారు అంటే ఎంత అవినీతికి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. మైనార్టీ కి చెందిన ఓ కో ఆప్షన్ సభ్యుడు ఇప్పటికీ దాదాపుగా 50 నుండి 100 ఎకరాల పైగా సర్వే నెంబర్ 30, 33,34,36,37,38,40,737 ప్రభుత్వ భూములను కబ్జా చేసి లేఔట్ మారుస్తూ పేదలకు విక్రయించి కోట్లు గడిస్తున్నారు. ఉన్నత అధికారులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాల చేపట్టి ఆపైగా అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ కార్యాలయం నుంచి అక్రమంగా



ఇంటి పన్నులు కట్టిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారు. భారీగా లంచాలకు అలవాటు పడ్డ రెవిన్యూ, మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రి ఇంటి నెంబర్లు జారీ చేయడం, విద్యుత్ మీటర్లు ఇవ్వడం చక చక జరిగిపోతుంది ఎంతైనా అధికారులు లంచాలకు అమ్ముడుపోతారు కదా, ఇలాంటి అధికారులపై ఏసీబీ దాడులు చేపించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ స్పందించి జోహార్ నగర్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పై చర్యలు తీసుకోరా.?

- జాతీయ జెండాను అవమానించిన గ్రేటర్ హైదరాబాద్ మేయర్
- జెండా ఎలా ఏర్పటు చేయాలో తెలియని వ్యక్తి మేయరా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో జాతీయ పతాకాన్ని తిరిగేసి ఆకుపచ్చ రంగు పైకి వచ్చే విధంగా జాతీయ జెండాను ఫ్లెక్సీ పై వేయడం చాలా దారుణమని ఇలాంటి వారిపై ప్రభుత్వము అధికారులు చర్యలు తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాక్షాత్తు హైదరాబాద్ నడి ఒడ్డులో తిరగబడిన జాతీయ జెండా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు అంటే నిర్వాహకులకు ఈ జెండా కనిపియలేదా?. లేక బీఆర్ఎస్ ప్రభుత్వం నాదే ఎవరేం చేస్తారులే అనే ధీమాతో ఇలా ఫ్లెక్సీలో ఈ జెండాను ఇలా పెట్టారా.? జెండాను కూడా సరిగ్గా ఏర్పాటు చేయలేని మేయర్ గా దేశ చరిత్రలో నిలిచిపోయారు హైదరాబాద్ మేయర్. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## చైనా, పాక్ సరిహద్దుల్లో అత్యాధునిక హెరాన్ డ్రోన్లను మోహరించిన భారత్



**పాకిస్థాన్ (ప్రశ్న న్యూస్):** చైనా, పాకిస్థాన్ దేశాలతో భారత్ సరిహద్దులు ఎంత సమస్యాత్మకమైనవో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా, ప్రత్యర్థి బలగాలు మన భూభాగంలోకి చొచ్చుకుని వచ్చే అవకాశాలున్నాయి. గతంలో పలుమార్లు ఇలాంటి సందర్భాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో, భారత కేంద్ర ప్రభుత్వం సరిహద్దుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రాఫెల్ వంటి శత్రు భీకర ఫైటర్ జెట్లను సరిహద్దులకు సమీపంలో ఉండే వాయుసేన స్థావరాలకు తరలించిన రక్షణ శాఖ... తాజాగా చైనా, పాక్ సరిహద్దుల్లో అత్యాధునిక హెరాన్ ఎంకే-2 డ్రోన్లను మోహరించింది. ఈ మానవ రహిత డ్రోన్లతో బహుళ ప్రయోజనాలున్నాయి. భిన్న లక్ష్యాలపై 24 గంటల పాటు నిఘా వేయడమే కాదు, దాడుల సందర్భంగా యుద్ధ విమానాలకు సహకరిస్తాయి. ఇది యుద్ధ విమానాలకు ఎలా సహకరిస్తుందంటే... ఈ డ్రోన్ నుంచి టార్గెట్ పై ఓ లేజర్ కిరణం పడుతుంది. ఆ కిరణం పడిన టార్గెట్ ను యుద్ధ విమానం సులువుగా గుర్తించి తుత్తునియలు చేస్తుంది. 150 నాట్స్ వేగంతో పయనించే ఈ డ్రోన్లు గరిష్ఠంగా 35 వేల అడుగుల ఎత్తులో ప్రయాణించగలవు. వీటిని ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ తయారుచేస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఇవి నిరాటంకంగా ప్రయాణిస్తాయి. చూడ్డానికి చిన్న సైజు విమానంలా కనిపించే ఈ హెరాన్ డ్రోన్లు ఒక్కసారి గాల్లోకి లేచాక ఏకబిగిన 36 గంటల పాటు ప్రయాణించగలవు

# బోయిన్పల్లి మార్కెట్లో బొంతలు

# బతుకులను ఆగం చేస్తాయ్




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో మౌళిక సదుపాయాల విషయంలో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు రైతులు, ట్రైడర్స్,ఖరీదుదారులు హమాలీలు గుమాస్తాలు.ఇవాలా , నిన్న కాదు గత కొన్నేళ్లుగా బోయిన్పల్లి మార్కెట్లో ఈ సమస్యలు పట్ల యుద్దమే చేస్తున్నారు స్థానికులు.ఇక ఇది సరిపోకమరొ పెద్ద సమస్య తో సాహసం చేస్తున్నారు బోయిన్పల్లి ట్రైడర్స్, గుమాస్తాలు, హమా లీలు అదేంటి అంటారా, మార్కెట్ అనుమతి లేకుండా ,ఫైర్ సేఫ్టీ అనుమతి కూడా లేదు కానీ ఎస్బీజీ బీ :17/1 దుకాణంలో బొంతలు వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం.అసలు కూరగాయల మార్కెట్లో బొంతలు ఏంటి, వ్యాపారం ఏంటి అనుకుంటున్నారా.అదే ఇక్కడి ట్విస్ట్అధికారులు, పాలకమండలినిర్లక్ష్యము రేపు జరగరాని సంఘటన చోటు చేసుకుంటేఎవరు బాధ్యులు.కూరగాయల మార్కెట్ మధ్య లో బొంతలువ్యాపార నిర్వహణకుడు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది.రైతుల నుంచి వచ్చిన కూరగాయల సంచులు సేకరించి వాటిని "రీసైక్లింగ్"చేసి తిరిగి రైతులకు, ట్రైడర్స్ కు విక్రయిస్తున్నారు.ఈ నేపథ్యంలో "రీ సైక్లింగ్ చేసేటప్పుడు సంచుల్లో నుంచి వచ్చే సన్నటి పొరలు గాలిలొ కలిసి ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు శ్వాస



తీసుకోవడంభారంగా మారడంతో కొన్ని సందర్భాల్లో ప్రాణం కూడా పొయ్యే అవకాశాలు లేకపోలేదు, అదిగాక శ్వాస కోస రుగ్మతలు తలెత్తుతాయి.అసలు అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు ఉన్నా యా? బోయిన్పల్లి మార్కెట్ యార్డు కు కూతవేటు దూరంలో ఉన్న తిరుమల గిరి అగ్ని మాపక కార్యాలయంలో దరఖాస్తు కూడా చేసుకోకుండా, అధికారులు ఎలాంటి అనుమ తులు మంజూరు చేయలే.అయిన కూడా మార్కెట్ తో ఎలాంటి సంబంధం లేని వ్యక్తి గోనె సంచులు సేకరించి అక్రమ వ్యాపారం నిర్వహిస్తుంటే యార్డు అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.మరోవిషయం ఏమిటంటే సహజంగా మార్కెట్ యార్డు కు వచ్చే వారిలో నూటికి ఎనభై శాతం కూళి,నాలి చేసుకుని బతుకెవాళ్లు ఎక్కువ అలాంటి వారికి సిగరెట్లు తాగే అలవాటు కల్గి ఉంటారు.ఈ క్రమంలో పొరపాటున ఎవరైనా తెలియక బొంతలు స్టోర్ చేసిన చోటకాలుతున్న సిగరెట్ పీక (ఫిల్టర్)వేస్తే పరిస్థితి ఏమిటి. అసలు సదరు కమీషన్ ఏజెంట్ తనకు కేటాయించిన దుకాణం ఇతరులకు విక్రయించినట్లు విశ్వసనీయ సమాచారం, సార్ గోనె సంచులు వ్యాపారమే కాకుండా అధికారులు తో లోపాయికారీ గా వ్యవహరించడం, ట్రైడర్స్ కి యార్డు అధికారులు, కమిటీ తో ఏదైనా సమస్యలు ఉత్పన్నం అయితే సార్ రంగప్రవేశం తో సర్దుమనుగుతుందనిమార్కెట్లో టాక్.2017 లో బోయిన్పల్లిమార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి పద్మా హర్ష ఎస్బీజీ బీ 17/1 షాపుయజమాని పై గతంలో చర్యలు తీసుకున్న విషయం అందరికి తెలిసిందే.కానీ గడిచిన మూడున్నర సంవత్సరాలుగా అధికారులు, పాలకమండలి అటువైపు తొంగి చూసిన పాపాన పోలేదు,అంటే బొంతతో బంధం ఏనాటిదో అన్నట్టు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా మార్కెట్ వర్గాలు నిద్ర లేచి యార్డుకు నిత్యం వెయిలల్లో ప్రజలు సంచరిస్తూ వుంటారు, రేపు జరగబోయే పేను ప్రమాదం నుంచి కాపాడాల్సిన బాధ్యత ఉన్నత అధికారులపై, కమిటీ పై ఎంతైనా ఉంది.గోనె సంచులు పై చర్యలు తీసుకోకపోతే రాతపూర్వకంగా మార్కెట్ సంచాలకులు, మంత్రి వర్యుల కు రిజిష్టర్ పోస్ట్ ద్వారా సమాచారం చేరవేస్తాం అంటున్నారుయార్డులో సదరు కమీషన్ ఏజెంట్లు.

# సికింద్రాబాద్ సర్కిల్లో

# అక్రమ నిర్మాణాలే ముద్దు

- డిప్యూటీ మేయర్ ఇలాకాలో అక్రమ నిర్మాణాల జోరు
- అధికారులు, డిప్యూటీ మేయర్ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా.?
- కాసులు కనబడితే చాలు అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న నోరు మెదపని టౌన్ ప్లానింగ్ అధికారులు
- రాజకీయ నాయకుల అండదండలే ఈ అక్రమ నిర్మాణాలకు కారణమా.?

**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ తార్నాక డివిజన్ రవీంద్ర నగర్ 12-12-51 లో రహదారిపై అక్రమ నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటలేరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సాక్షాత్ గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ డివిజన్ లోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మేయర్ ఈ నిర్మాణం పై చర్యలు తీసుకోరా.? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్, కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడానికి గల కారణం ఏమిటని కాసులు ఇస్తే చాలు అక్రమ నిర్మాణాలు కనపడవా.? ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ వారి జేబులో నింపుకుంటూ కోట్లలో ఆర్థికంగా బలోపేతం అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై విజిలెన్స్ ఏసిపి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. అక్రమ నిర్మాణం చేపట్టే ఇంటి యజమానులపై ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారికి అక్రమ నిర్మాణాలు కనపడవా.? మరి వీటిపై చర్యలు ఎవరు తీసుకోవాలో తెలపాలని ప్రభుత్వానికి ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణాల వైపు కూడా చూడకుండా అక్రమ సంపాదన ముఖ్యమని అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారా.? అక్రమ నిర్మాణాలను చేపిస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోరా.? ప్రభుత్వం ఇచ్చే జీతాల కంటే అక్రమ నిర్మాణదారులు ఇచ్చే కాసులే వీళ్లకు కనపడుతున్నాయా.? అక్రమ నిర్మాణం ప్రోత్సహిస్తున్న అధికారులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వడం దండగా.? అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ సంపాదనే వీరికి మెండుగా ఉండడంతో అక్రమ నిర్మాణం ప్రోత్సహిస్తూ కిందిస్థాయి సిబ్బంది కూడా అక్రమ నిర్మాణాల వైపు చూడకుండా ఉండాలని అధికారులు ఆదేశిస్తారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎవరు తీసుకోవాలో జిహెచ్ఎంసి కమిషనర్ మున్సిపల్ శాఖ మంత్రి తెలియచేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని దినపత్రికల్లో ప్రచురించిన అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి గల కారణం ఏమిటి కమిషనర్ సార్. రాజకీయ నాయకుల అండదండలతో మున్సిపల్ అధికారుల కనుచూపుల్లో ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లో అక్రమ నిర్మాణాలు జరిగిన ఆ డివిజన్ కార్పొరేటర్ పై ఆ టౌన్ ప్లానింగ్ అధికారిపై ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అప్పుడైతేనే ఈ అక్రమ నిర్మాణాలు జరగకుండా ఉంటాయని ప్రజలు భావిస్తున్నారు. ఇకనైనా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్, ఉన్నత అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్



చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై పత్రికలో వస్తున్న కథనాలపై విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోకుండా లోలోపల సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం అధికారులు సైతం అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ సంపాదన ధ్యేయంగా డ్యూటీ చేస్తే ఇక విజిలెన్స్ విభాగం ఎందుకో మున్సిపల్ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి తెలపాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588